నల్లగొండ ప్రభాత వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 21, ఆగస్టు 2023 16 పేజీలు





ప్రభాతవార్త, సూర్యాపేట : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అద్భుతమైన పనితీరును ప్రదర్శిస్తూ అందరి కృషి ఫలితంగా మానవాభివృద్ధి సూచికలో దేశంలో తెలంగాణ తలసారి ఆదాయంలో నెంబర్‌వన్‌గా నిలిచిందని, ప్రగతికి గీటురాయి అని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. సూర్యాపేట పట్టణంలో ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. రూ. 156 కోట్లతో 20 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన మెడికల్ కళాశాలను, రూ. 38.50 కోట్లతో 20 ఎకరాల్లో నిర్మించిన జిల్లా పోలీస్ కార్యాలయం, రూ. 65 కోట్లతో 10 ఎకరాల్లో నిర్మించిన సమీకృత కలెక్టరేట్ కార్యాలయ భవనాన్ని, రూ. 30 కోట్లతో ఆరు ఎకరాల్లో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డును, జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కలెక్టరేట్ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్వమత పెద్దల ఆశీర్వచనాలను తీసుకుని కలెక్టర్ వెంకట్రావ్‌ను కలెక్టర్‌లో సీటులో కూర్చోబెట్టి అభినందనలు తెలిపారు.

8లో...

# అభివృద్ధిలో అద్భుతాలు సాధించాలి

- తలసరి ఆదాయంలో తెలంగాణ నెంబర్ వన్
- కలిసి పని చేస్తేనే మంచి ఫలితాలు
- జీరో ఫ్లోరోసిస్ రాష్ట్రంగా తెలంగాణ







## పల్లెలకు రాని పల్లె వెలుగు

- ప్రజలు, విద్యార్థులకు తప్పని తిప్పలు
- ఆటో, ఇతర వాహనాలే దిక్కు
- బస్సు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి



చిట్యాల రూరల్, ప్రభాతవార్త : ప్రజల సౌకర్యార్థం పల్లెలకు బస్సులు నడపాల్సిన ఆర్టీసి అధికారులు ఈ విషయంలో విఫలమవుతున్నారు. గతంలో ప్రతి పల్లెకు బస్సులు నడపడానికి ఆర్టీసి ఎంతగానో కృషి చేసింది. మారుమూల గ్రామాలకు సైతం బస్సు సదుపాయం కల్పిస్తున్నామని ఆర్టీసి చేస్తున్న ప్రకటనలు కాగితాలకే పరిమితం అవుతున్నాయి. దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించలేనట్లుగా బిటి రహదారులున్నీ బస్సు సర్వీస్‌లు లేకపోవడంతో ప్రజలు, ప్రయాణీకులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

2లో...

## మద్యం దుకాణాల మత్తు ఎవరికి ఎంత

నేడు లక్కీ డ్రా లక్కు ఎవరికో – దరఖాస్తుదారుల్లో తీవ్ర ఉత్కంఠ



16లో...

## అధికార పార్టీ మొదటి లిస్టు నేడే విడుదల

భువనగిరి ప్రభాతవార్త : అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాను బిఆర్ఎస్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రావణ పంచమి ముహూర్తంలో ప్రగతి భవన్ వేదికగా విడుదల చేయనున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. తగిన కసర్తు చేసి 105 మందితో ఫైనల్ లిస్ట్ ప్రకటించనున్నట్లు తెలిసింది. వివాదాస్పదంగా ఉన్న కొన్ని స్థానాలు మినహా అన్ని స్థానాలకు అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉన్నది.

2లో...

- 105 మందితో లిస్టు అందులో మన ఉమ్మడి జిల్లా వారెందరు
- బిఆర్ఎస్ టికెట్ల పంపిణీలో బీసీలకు న్యాయం జరుగుతుందా
- శ్రావణ పంచమి ముహూర్తం ప్రగతి భవన్ వేదిక



# అధికార పార్టీ మొదటి లిస్టు నేడే విడుదల

మొదటి పేజీ తరువాయి

కెసిఆర్ లక్కీ నెంబర్ ఆరు కావడంతో 105 మంది పేర్లను ప్రకటించవచ్చని పార్టీ ముఖ్యనేతలు అంచనా వేస్తున్నారు. నేడు ప్రకటించే అభ్యర్థుల లిస్టులో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల అభ్యర్థులలో ఎవరనేది ఉత్కంఠంగా మారింది. ప్రస్తుతం 12కు 12 స్థానాలు అధికార పార్టీ ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్నారు. సీఎం ప్రకటించబోయే లిస్టులో ఉమ్మడి జిల్లాకు సంబంధించిన ఒకటి లేదా రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యేల పేర్లు ఉండకపోవచ్చని ఆ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. మునుగోడు, కోదాడ నియోజకవర్గాలకు మొదటి లిస్టులో కాకుండా రెండవ లిస్టులో అభ్యర్థులను ప్రకటించవచ్చని ఆ పార్టీ ముఖ్య నాయకులు వ్యక్తం చేస్తున్నారు. దళితుల భూములను కబ్జా చేశారని, దళిత బంధు పథకంలో కమిషన్లు నొక్కారని, ప్రజలకు అందుబాటులో లేరని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో తగిన శ్రద్ధ కనబరచలేదని రకరకాల ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై కూడా గులాబీ బాస్ గుర్రుగా ఉన్నారని, వారికి వార్నింగ్ ఇస్తూ మొదటి లేదా రెండో లిస్టులో అభ్యర్థులుగా ప్రకటించవచ్చని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు బిసి నినాదాన్ని ఎత్తుకొని టికెట్ల పంపిణీలో బీసీలకు సరైన ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో బిఆర్ఎస్ బీసీలకు ప్రస్తుత పరిస్థితుల్లో న్యాయం చేసే అవకాశాలు కనిపించడం లేదు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాలలో రెండు ఎస్సీ, ఒక స్థానం ఎస్సీ, ఒక స్థానం ఎస్టి రిజర్వేషన్లకు మరొక స్థానం బీసీకి పోగా మిగతా 9స్థానాల్లో అగ్రవర్ణాల వారు ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్నారు. సిట్టింగ్‌లందరికీ అధికార పార్టీ టికెట్లు ఇచ్చినట్లయితే బిఆర్ఎస్ పార్టీకి బీసిల సెగ తగలక తప్పదని ఆ పార్టీలోని బీసీ నేతలే బహిరంగంగా వ్యక్తం చేస్తున్నారు. నల్లగొండ జిల్లాలో బీసీల జనాభా ప్రాతిపదికిన ఏ పార్టీ అయినా బీసీలకు న్యాయం చేయడం లేదనే బాధ బీసీలలో ఉన్నది. ముఖ్యంగా కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ నుండి బీసీలకు టికెట్ల పంపిణీలో న్యాయం చేస్తారని ఎదురుచూస్తున్నారు. కానీ జిల్లా రాజకీయాల పరిస్థితులు పరిశీలిస్తే బీసీలకు మరోసారి మొండి చేయి చూపించే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి..

# పల్లెలకు రాని పల్లె వెలుగు

మెదటి పేజీ తరువాయి

ఆయా ప్రాంతాల్లో ఆదాయం రావడం లేదని, ఆటోలు ప్రతి గ్రామంలో నడుస్తున్నాయని కారణాలతో కొన్ని గ్రామాలకు బస్సులను రద్దు చేయడంతో కాలినడకన లేదా ఆటోలను, ఇతర వాహనాలను ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొంది. ఆటోలకు ప్రత్యామ్నాయంగా సమర్థవంతంగా బస్సులను నడిపితే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని భావిస్తున్నారు.

**పల్లె ప్రయాణానికి ఆటోలే దిక్కు :** చిట్యాల మండలంలోని ఆరెగూడెం, మొర్సుగూడెం, చిన్నకాపర్తి, బోయగుట్ట, మొగిలిదోరి అదే విధంగా ఏపూర్, పేరేపల్లి గ్రామాలతో పాటు పలు గ్రామాలకు రవాణా సౌకర్యం ఉండేది. ప్రస్తుతం ఆయా గ్రామాలకు ఆర్టీసి బస్సులను నడపడం లేదు. కొన్నేళ్ల క్రితం ఈ గ్రామాలకు రెండు పూటలా కళాశాల, పాఠశాలల సమయానుకూలంగా బస్సు రెండు ట్రిప్పులు నడిచేది. కానీ కరోనా సమయంలో బస్సులను రద్దు చేశారు. కరోనా వైరస్ తగ్గుముఖం పట్టడంతో ప్రభుత్వం పలు పల్లెలకు, పట్టణాలకు బస్సులు నడపడం మొదలుపెట్టి రెండేళ్లు గడుస్తున్నా చిట్యాల మండలంలోని పల్లెలకు మాత్రం బస్సులు నడపకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడం కోసం పట్టణాల్లో ఉన్న కళాశాలలు, పాఠశాలలకు, ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లాలన్నా పల్లెలకు బస్సులు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజలు తమ అవసరాల కోసం సుమారు 15 కిలోమీటర్లు దూరంలో ఉన్న పట్టణానికి ప్రయాణం చేయాలంటే ఆటోలు తప్ప వేరే దిక్కే లేదన్నారు. సమయానికి అవి కకూడా లేకపోతే గంటల తరబడి రోడ్లపై నిరీక్షించాల్సి వస్తుందని వాపోతున్నారు. ఇతరుల ద్విచక్రవాహనాలను ఆశ్రయించడంతో మహిళలు, యువతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కళాశాలల్లో పరీక్షల సమయ ంలో ఆలస్యమైతే ద్విచక్రవానాలను ఆశ్రయించడం లేదంటే కాలినడక తప్పడం లేదని విద్యార్థులు చెబుతున్నారు. గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు భోదించడానికి వచ్చే ఉపాధ్యాయులకు, వివిధ రంగాల్లో పనిచేసే అధికారులు సైతం ఆయా గ్రామాలకు సరైన బస్సు సౌకర్యం లేకపోవడంతో దూర ప్రాంతాల నుండి రావడానికి చాలా ఇబ్బందులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో తప్పనిసరి స్థానికంగా ఉంటున్న ఆటోలను, ఇతర వాహనాలను ఆశ్రయిస్తున్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కిసు ్తన్నప్పటికీ తప్పనిసరి పరిసి ్థతుల్లో వాటిలోనే ప్రయాణిస్తున్నారు. లైసెన్స్ లేని వారు కూడా అతివేగంతో వాహనాలు నడుపుతుండగా ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదు. దీంతో వాహనాలలో ప్రయాణించేందుకు జంకుతున్నారు. అయినా తప్పని పరిస్థితుల్లో ప్రయాణం చేయాల్సి వస్తుందని పేర్కొంటున్నారు. ఆర్టీసి బస్సులను సుశిక్షతులైన డ్రైవర్లు నిదానంగా నడుపుతుండడంతో ప్రమాదాలు జరిగే అవకాశం తక్కువ ఉండడంతో వాటిలో ప్రయాణించేందుకు ప్రజలు ఆసక్తి కనబరుస్తున్నారు. ఆర్టీసి బస్సులను పలు రూట్లలో నడిపితే ఆ బస్సుల్లో ప్రయాణీకులు ఎక్కడానికి, ఆక్యుపెన్సీ రేటు పెరగడానికి అవకాశం ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. ఈ దిశగా ఆర్టీసి అధికారులు ఆలోచించి గతంలోని బస్సు సర్వీసులను మండలంలోని పలు గ్రామాలను కలిపే విధంగా యధాతథంగా నడపాలని అధికారులను కోరుతున్నారు. ఈ విషయాన్ని ప్రభాతవార్త ఆర్టీసి ఎండి సజ్జనార్ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారు.




బస్సు సౌకర్యాన్ని పునరుద్దరించాలి: పొలిమెర నవీన్, చిన్నకాపర్తి

తారు రోడ్లున్న తమ గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలకు ఆటోలే దిక్కయ్యాయి. ఆ ఆటోలు సైతం సమాయానికి రాకపోవడంతో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు రోడ్ల వెంట గంటల తరబడి నిరీక్షిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జనం నిండే వరకు ఆటోలు తీయకపోవడంతో సరైన సమయంలో ప్రజలు విద్యార్థులు గమ్యస్థానాన్ని చేరలేకపోతున్నారు. ఒకవేళ తీసినా పరిమితికి మించి జనాన్ని ఎక్కించుకుని వెళ్తున్నారు. ప్రయాణ ఖర్చులు కూడా అధికమవుతున్నాయి. ఆర్టీసి అధికారులు తక్షణమే స్పందించి ఈ గ్రామాలకు గతంలో మాదిరిగానే బస్సును యధాతథంగా నడపాలని అధికారులను కోరుతున్నాము.

# ఉత్సవాలకు ముస్తాబైన ముత్యాలమ్మ, మైసమ్మ ఆలయం

## నేటి నుంచి ఉత్సవాలు ప్రారంభం

**కట్టంగూర్,ఆగస్టు 20 ప్రభాతవార్త :** మండ కేంద్రమైన కట్టంగూర్‌లోని కురుమర్తి రోడ్డులోగల శ్రీముత్యాలమ్మతల్లి, వనం మైసమ్మతల్లి దేవాలయం పునఃప్రారంభానికి సర్వం సిద్ధమైంది. దాతల సహాయంతో గతంలో వున్న ఆలయం స్థానంలోనే నూతనంగా దేవాలయాలను కమిటీవారు నిర్మించారు. ఈ ఆలయానికి ఐతగోని మల్లయ్య వారసులైన ఐతగోని చిన్నవెంకయ్య,ఐతగోని లచ్చయ్య,ఐతగోని బాలనర్సయ్య,ఐతగోని సైదులులు భూమిని అందించగా ముత్యాలమ్మగుడిని యర్కల చిన్నలక్ష్మయ్య వారసులు, వనం మైసమ్మ గుడిని నర్సింగ్ వారసులు, దాతల సహకారంతో ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. గత ఏడాది శ్రావణమానంలో బోనాల ఉత్సవాలను అమ్మవార్లను తాత్కాలింగా నిర్మించిన షెడ్డులో ఉంచి ఉత్సవాలను నిర్వహించినప్పటికీ ప్రస్తుతం ఆలయం పూర్తికావడంతో పెద్ద ఎత్తున ఉత్సవాలను నిర్వహించేందుకు కమిటీ వారు ఏర్పాట్లను పూర్తిచేశారు. ఈ సందర్భంగా నూతన విగ్రహాల ప్రతిష్టతోపాటు ఆలయ వునఃప్రారంభంకానుంది. కార్యక్రమాలను సోమవారం నుంచి ప్రారంభమై గురువారం వరకు పెద్దఎత్తున నిర్వహించనున్నారు. సోమవారం ఉదయం గణపతిపూజ, పుణ్యాహవాచనము, రక్షా బంధనం, అంకురార్పన,మండపస్థాపితం, ఉత్సవమూర్తుల ఊరేగింపు, హోమము: ప్రారంభం, తీర్థప్రసాద వితరణ జరుగనుండగా ఈనెల 22వ తేదీన రుద్ర హోమము, యాత్ర జపం, ద్యావాధివాకం,శేయాదివాకం, ప్రదోషకాల పూజ, మంగళహారతి నిర్వహించనున్నారు. అదేవిధంగా ఈనెల 23న



దుర్గాహోమము, పూర్ణాహుతి, విగ్రహప్రతిష్ట, అభిషేకములు, బలి దాసం, మంగళహారతి, తీర్థప్రసాద వితరణతోపాటు అన్నదాన కార్యక్రమాన్ని బిఆర్ఎస్ జిల్లా నాయకులు పెద్ది యాదగిరిగౌడ్‌ధనలక్ష్మి దంపతులు నిర్వహించనున్నారు. ఈనెల 24న గురువారం ఉదయం 9గంటల నుంచే అమ్మవారికి బోనాల సమర్పించి,మొక్కులు తీర్చుకోనున్నారు భక్తులు.

**ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి :** శ్రీముత్యాలమ్మమారెమ్మ ఉత్సవాలకు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులులేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని,విద్యుత్‌దీపాలతో ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్ది, మైకులను ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరుకానున్నారని,భక్తులు ఈ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాల్సిందిగా కమిటీవారు విజ్ఞప్తి చేశారు.

# పట్టపగలే చోరీకి యత్నం

కోదాడ టౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త



పట్టణంలోని టీచర్స్ కాలనీలో ఆదివారం పట్టపగలే దొంగలు ఒక ఇంట్లో దొంగతనానికి ప్రయత్నించి విఫలమైన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మునగాల మండలంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పందిరి గోపిరెడ్డి టీచర్స్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. ఆదివారం శుభకార్యం నిమిత్తం కుటుంబ సభ్యులతో వేరే ఊరుకు వెళ ్లగా గమనించిన అపరిచిత వ్యక్తులు గేటు, మెయిన్‌డోర్ తాళాలను పగలకొట్టి ఇంట్లోకి ప్రవేశించినట్లు తెలిపారు. ఈ వ్యవహారాన్ని గమనించిన ఎదురింటి వ్యక్తి అనుమానంతో ఇంటి యజమానికి ఫోన్లో విషయాన్ని తెలిపి ఆ ఇంటి వద్దకు వెళ్లి సదరు వ్యక్తులను ఎవరని ప్రశ్నించగా ఆ వ్యక్తులు అతననిని చూసి గన్ చూపించి బెదిరించి అతని ఫోన్‌ను లాక్కొని మహీంద్రా వాహనంలో పారిపోయినట్లు తెలిపారు. యజమాని పోలీసులకు ఫోన్ చేయడంతో డిఎస్పీ ప్రకాష్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం సూర్యాపేట నుండి క్లూస్ టీం వచ్చి ఆధారాలను సేకరించారు. భాదితుని ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని డిఎస్పీ ప్రకాష్ పట్టణ ప్రజలకు సూచించారు. గ్యాస్ స్టవ్ బాగు చేస్తామని ఇతర ఇంటికి సంబంధించిన పనులు చేస్తామని వచ్చే అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

# తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

కోదాడ రూరల్, ఆగస్టు 20 ప్రభాతవార్త

తాళం వేసి ఉన్న ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడి 29 తులాల బంగారు ఆభరణాలు చోరీ చేసినట్లు పట్టణ సిఐ రాము తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని గోపిరెడ్డి నగర్‌లో నివాసం ఉంటున్న మున్సిపల్ ఏఈ కోట్ల చంద్రశేఖర్‌రెడ్డి శనివారం రాత్రి 9 గంటల సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి బయటకు వెళ్లి తిరిగి 11 గంటల సమయంలో ఇ ంటికి తిరిగి వచ్చారు. ఈ మధ్య సమయంలో గుర్తు తెలియని దొంగలు ఇంట్లోకి చొరబడి మెయిన్‌డోర్ బలవంతంగా తెరిచి ఇంట్లో బీరువాలో దాచుకున్న 29 తులాల బంగారు ఆభరణాలు దొ ంగిలించుకుపోయారన్నారు. కోట్ల చంద్రశేఖర్ ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. క్లూస్ టీం పరిశీలించి వివరాలు సేకరిస్తున్నారు.

# ట్రాక్టర్ ద్విచక్రవాహనాన్ని ఢీకొని వ్యక్తి మృతి

పెన్‌పహాడ్, ఆగస్టు 20 ప్రభాతవార్త



ట్రాక్టర్ ద్విచక్రవాహనాన్ని ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని దూపహాడ్ గ్రామ శివారులో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేటలోని రాజీవ్‌నగర్‌కు చెందిన పిడమర్తి మల్లయ్య ఫంక్షన్ నిమిత్తం గరిడేపల్లి వెళ్లి వస్తున్న క్రమంలో సీఎం కెసిఆర్ సభకు వెళ్లి వస్తున్న మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన ట్రాక్టర్ దూపహాడ్ గ్రామ శివారులో ఢీకొనడంతో మల్లయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ద్విచక్రవాహనం వెనుక కూర్చున్న వగ్గు నర్సయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. మల్లయ్య మృతితో కుటుంబం శోకసంద్రంలో మునిగింది.

# ఛలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి**

**ఖమ్మంపాటి శంకర్**

మాడ్గులపల్లి, ఆగస్టు 20 (ప్రభాతవార్త



విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని నిర్వహించనున్న ఛలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ అన్నారు. ఆదివారం మాడ్గులపల్లిలో నిర్వహించిన భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మండల మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగం సమస్యల పరిష్కారం చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. విద్యార్థుల అమరవీరుల త్యాగాలతో వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులను ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పేపర్ ప్రకటనలో పేద మధ్య తరగతి విద్యార్థులు ఉండే ఎస్సి, ఎస్టి, బిసి సంక్షేమ వసతి గృహాలకు కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల పాఠశాలలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచుతున్నామని చేసిన మాటలు ఆచరణలో మరచిపోయారు. పేద విద్యార్థుల కడుపులు నింపాలంటే తక్షణమే ముఖ్యమంత్రి మెస్ చార్జీలు పెంచిన జీవోను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా 5177కోట్ల స్కాలర్ షిప్, ఫీజు రీఎంబర్స్‌మెంట్ విడుదల చేయకుండా ఎస్సి, ఎస్టి, బిసి మైనార్టీ పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులపై నీళ్లుచల్లుతున్నారన్నారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీఎంబర్స్‌మెంట్ విడుదల చేయాలని హెచ్చరించారు. రాష్ట్రంలో ఉన్న గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని భవిష్యత్తులో రాబోయే ఎన్నికల్లో విద్యారంగం సమస్యలు పరిష్కారం చేయక పోతే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి కెసిఆర్‌కి గత పాలకులకు పట్టిన గతే పడుతుందని అన్నారు. విద్యారంగ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని చేపట్టే ఛలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కొర్రా సైదానాయక్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లెంల శ్రీకర్, పతాని శ్రీను, మండల నాయకులు కొడదల రాజశేఖర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మాడ్గులపల్లి ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష, కార్యదర్శులు పవన్, ప్రవీణ్‌ను, గిరీష్, శివ, సుశాంత్‌రెడ్డి, గోపి, సంజీవ, రవివర్మ, సాయిశేఖర్, అభి తదితరులు పాల్గొన్నారు.

## కుల, మతాలకతీతంగా పండుగలు జరుపుకోవాలి

**- కుందూరు జయవీర్‌రెడ్డి**

హాలియా, ఆగస్టు 20, (ప్రభాతవార్త:



కులమతాలకతీతంగా పండుగలు జరుపుకోవాలని రాష్ట్ర యువ నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని యాచారం గ్రామంలో ముస్లిం సోదరులు నిర్వహించే పీర్ల పండుగలో అయన పాల్గొని సవార్లు పూజించారు. అనంతరం అయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు కోరిక మేరకు రేకుల షెడ్డుగా ఉన్న పీర్లకొట్టానికి అతి త్వరలోనే శ్లాబ్ వేయిస్తానని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. దీంతో ముస్లిం సోదరులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాకునూరి నారాయణ గౌడ్, గౌని రాజారమేష్‌యాదవ్, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, పిల్లి అంజనేయులు, సైదులు, జగన్మోహన్‌రెడ్డి, కుందూరు వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ కట్టబోయిన సత్తయ్య, మల్లేష్, మహబూబ్, శేఖర్, చాంద్, వెంకటాచారి, శంకర్, హనీఫ్, రజాక్, వెంకన్న, సైదులు, జాఫర్, మాస్, సోహెబ్, భూషణ్, మేరాజ్, జానీ, లింగయ్య, వెంకయ్య తదితరులు ఉన్నారు.

## సాంకేతిక విప్లవానికి నాంది రాజీవ్‌గాంధీః మాజీ సీఎల్‌పీ నేత జానారెడ్డి

హాలియా, ప్రభాతవార్త. ఆగస్టు 20:



సాంకేతిక రంగాన్ని అభివృద్ధి పరిచింది రాజీవ్‌గాంధీ అని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. ఆదివారం హాలియా మున్సిపాలిటీలో యువజన కాంగ్రెస్ అధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన రాజీవ్‌గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అతి చిన్న వయస్సుల్లోనే రాజీవ్ గాంధీ ప్రధాని అయ్యారని, యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కును కల్పించారన్నారు. 11986లో జవహర్ నవోదయ విద్యా విద్యాలయాల వ్యవస్థను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విద్యను అందించే విధంగా నాటిడే కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి, పీసీసీ సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పగడాల నాగరాజుయాదవ్, కాకునూరి నారాయణగౌడ్, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, కృష్ణనాయక్, చింతల చంద్రారెడ్డి, సాగర్‌రెడ్డి, వెంపటి శ్రీనివాస్, పోదిల కృష్ణ, కుందూరు రాజేందర్‌రెడ్డి, పిల్లి అంజనేయులు, తక్కెళ్లపల్లి సైదులు, నెర్మటి వెంకట్‌రెడ్డి, సపావట్ పాండునాయక్, రమణారెడ్డి, నాగిరెడ్డి, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

హాలియా, ప్రభాతవార్త. ఆగస్టు 20:



సోమవారం నిర్వహింప నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అకారపు నరేష్ పిలుపునిచ్చారు. అదివారం హాలియాలోని సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న సుమారు 5,117 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధికారం చేపట్టి 9 సంవత్సరాలు గడిచిన ప్రభుతక్వ విద్యారంగం ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. నేడు జరిగే కలెక్టరేట్ ముట్టడికి విద్యార్థి లోకం, ప్రజాస్వామిక వాదులు, మేదావులు హాజరై జయ్యుపదం చేయాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీస్, కోఎరే రమేష్, చందు, నవీన్, బ్రహ్మం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధికై కృషిః ఏకే పౌండేషన్ చైర్మన్ అనిల్‌కుమార్

హాలియా, ప్రభాతవార్త. ఆగస్టు 20:



నిరుద్యోగ యువతకు ఉపాధే లక్ష్యంగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని ఏకే పౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్‌కుమార్ అన్నారు. అదివారం హాలియాలోని బ్రైం పాఠశాలలో అమెజాన్ వేర్ హౌస్, డెలివరీ డాట్ కాం వారిచే నిర్వహించిన మెగా జాబ్ మేలాలలో పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గంలోని నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు వివిధ రకాల జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని సామాజిక చైతన్యం కోసం పని చేస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా 100 మంది నిరుద్యోగ యువతి, యువకులను ఉద్యోగాలకు ఎంపిక చేసి ఈనెల 24వ తేదీన జాయినింగ్ కావాలని వారికి నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు రాజ్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాస్, రాజుయాదవ్, అకాంక్ష ప్రిన్సిపాల్ రవికుమార్‌యాదవ్; తుమ్మరగోటి రమేష్, పౌండేషన్ సభయులు, నిరుద్యోగ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక నేరాల కింద కెసిఆర్‌ను అరెస్టు చేయాలి


కోదాడ టౌన్, ఆగస్టు 20 (ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రజల సొమ్మును దోచుకుంటున్న సీఎం కెసిఆర్ ఆర్థిక నేరగాడని, ఆర్థిక నేరాల కింద సీఎం కెసిఆర్‌ను వెంటనే అరెస్టు చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు కేంద్ర మాజీ మంత్రి ఎంపి రవీంద్రనాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్తుండగా పోలీసులు తనను కోదాడలోనే అడ్డుకున్నారని బూట్ల సవ్వడి లేని తెలంగాణ ఏర్పాటు చేస్తామని, ఇప్పుడు పోలీసులతో నిర్బంధాలు ఎందుకు చేపిస్తున్నారన్నారు. అవినీతికి పాల్పడితే రాళ్లతో కొట్టాలని అన్న కెసిఆర్ నేడు అవినీతి చేస్తూ తెలంగాణ ప్రజలకు భయపడి బ్రాత్రూం కూడా బుల్లెట్ ప్రూఫ్ ఏర్పాటు చేసుకున్నారని విమర్శించారు. ఎన్నికలకు ముందు వచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో కెసిఆర్ అవినీతిని ఎండగట్టి రా ష్ట్రంలో అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఒర్సు వేలంగి రాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## లచ్చిరాంకు నివాళులర్పించిన బుసిరెడ్డి పౌండేషన్

హాలియా, ప్రభాతవార్త. ఆగస్టు 20:



అనుముల మండలం వీర్లగడ్డతండా గ్రామానికి చెందిన దేపావత్ లచ్చారాంనాయక్ దశ దిన కార్యక్రమంలో బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అదివారం పాల్గొన్నారు. ఈసందర్భంగా లచ్చారాంనాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో తిరుమలగిరి మండల వైస్ ఎంపీపీ యదవల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచ్‌లు ప్రబావతిసంజీవరెడ్డి, నరేష్‌నాయక్, జనార్ధన్‌రెడ్డి, తుడుం ముత్తయ్య, ప్రదీప్‌రెడ్డి, బుర్రి రాంరెడ్డి, నాగేందర్‌నాయక్, భీమానాయక్, ఛత్రియానాయక్, బాలు, శ్రీరాములు, వాడపల్లి శ్రీనుముదిరాజు, ఉదయ్, అనిల్, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐలు ఎంపికైన అభ్యర్థులకు సన్మానం

నడిగూడెం, ఆగస్టు 20 ప్రభాతవార్త



పోలీస్ సబ్ఇన్స్పెక్టర్లుగా ఎంపికైన మండలానికి చెందిన కొండ తేజ వంశీ, మధుసూదన్‌రెడ్డి, బోళ్ల సందీప్‌రెడ్డి, కాసాని సాయిలను ఆదివారం కోచ్, పిఇటి పి. నాగేశ్వరరావు సన్మానించారు. విధి నిర్వహణలో మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని, గ్రామాలకు పోలీస్ డిపార్టుమెంట్‌కు పేరు తేవాలన్నారు. మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు కరుణాకర్, మల్లికార్జున్, సాయి, నర్సింహారెడ్డి, ఫయాజ్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల అరెస్టు

నడిగూడెం, ఆగస్టు 20 ప్రభాతవార్త



సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన ముఖ్యమంత్రి కెసిఆర్ సభను అడ్డుకుంటారనే ఉద్దేశ్యంతో ముందస్తుగా మండలంలోని కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. అరెస్టులు అప్రజాస్వామికమని నాయకులు అన్నారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గుండు శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్, రేపాల పురుషోత్తం తదితరులు అరెస్టు అయిన వారిలో ఉన్నారు.

## సీఎం ప్రగతి నివేదన సభకు తరలివెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు

అనంతగిరి, ఆగస్టు 20 ప్రభాతవార్త



సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సీఎం కెసిఆర్ ప్రగతి నివేదన భారీ బహిరంగ సభకు అనంతగిరి మండలంలోని అన్ని గ్రామాల నుండి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు ట్రాక్టర్లు, లారీలు, ద్విచక్రవాహనాల ద్వారా భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామం నుండి పెద్ద సంఖ్యలో తరలివెళ్లినట్లు నాయకులు తెలిపారు. మండలంలోని అనంతగిరి, వాయిలసింగారం, పాలవరం, శాంతినగర్, బొజ్జగూడెం, గోండ్రియాల, ఖానాపురం, త్రిపురవరం, మొగలాయికోట, కిష్టాపురం, వసంతాపురం తదితర గ్రామాల నుండి పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

నడిగూడెం, ఆగస్టు 20 ప్రభాతవార్త

మండల కేంద్రమైన నడిగూడెంలో ఆదివారం దివంగత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశాభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఐటి రంగాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గుండు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ఏపూరి సుధీర్, గుండు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గోండ్రియాలలో ముస్లిం మైనార్టీ సమావేశం

అనంతగిరి, ఆగస్టు 20 ప్రభాతవార్త



మండల పరిధిలోని గోండ్రియాల గ్రామంలో ఆదివారం పీర్ల చావిడి వద్ద ముస్లిం మైనార్టీ సమావేశాన్ని నిర్వహించారు. గ్రామంలో మసీద్ నిర్మాణం కోసం ముస్లిం సోదరులు సమావేశాన్ని ఏర్పాటు చేయగా కోదాడ పట్టణ ముస్లిం కమిటీ నాయకులు పాల్గొన్నారు. తమ గ్రామంలో మసీద్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె హుసన్, మస్తాన్, పఠాన్, లతీఫ్‌ఖాన్, పఠాన్ ఇక్బాల్‌ఖాన్, పఠాన్ ఉస్మాన్ ఖాన్, ఖాదర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

కోదాడ రూరల్, ఆగస్టు 20 ప్రభాతవార్త



భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్‌గాంధీ ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన జయంతి సందర్భంగా పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ జీవితం దేశానికి అంకితం, యువతకు ఎన్నో మార్గదర్శకాలను దిశానిర్దేశం చేశాడని, పార్టీ కోసం తన జీవితాన్ని అంకితం చేశాడని, సాంకేతిక పరిజ్ఞానాన్ని యువతకు పరిచయం చేసింది రాజీవ్ గాంధీ అన్నారు. నేటి యువత రాజీవ్ గాంధీని ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాల సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వంగవీటి రామారావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, కందుల కోటేశ్వరరావు, గంధం యాదగిరి, కర్రి శివ సుబ్బారావు, బాగ్దాద్, కాంపాటి శ్రీను, పాలూరి సత్యనారాయణ, డేగ శ్రీధర్, బాల్‌రెడ్డి, రేవూరి వెంకటాచారి, దాదావలి, అక్కిరాజు రజనీకాంత్, బాజాన్, బాబా, ఖలీల్, సైదిబాబు, శోభన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలమర్రి దేవాలయంలో సీఎస్ శాంతకుమారి పూజలు

సూర్యాపేట రూరల్, ఆగస్టు 20 ప్రభాతవార్త



పిల్లలమర్రి చారిత్రక దేవాలయంలో తెలంగాణ సీఎస్ శాంతకుమారి ప్రత్యేక పూజలు చేశారు. సీఎం పర్యటన నిమిత్తం జిల్లా కేంద్రానికి చేరుకున్న ఆమె ఆదివారం సూర్యాపేట పరిధిలోని దేవాలయాలను సందర్శించారు. ఎరకేశ్వరాలయం, నామేశ్వరాలయం, త్రికూటాలయాలను సందర్శించి దేవాలయాల చరిత్రను తెలుసుకున్నారు. ఆమె వెంట అదనపు కలెక్టర్ ప్రియాంక, శిశు సంక్షేమ శాఖ అధికారి జ్యోతి పద్మ, అధికారులు ఉన్నారు.

## పరీక్ష ఫీజు చెల్లించాలి

నడిగూడెం, ఆగస్టు 20 ప్రభాతవార్త

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఓపెన్ టెన్త్, ఇంటర్ 2022–23 విద్యా సంవత్సరంలో ఇంతకు ముందు పరీక్షలు రాసి ఫెయిలైన అభ్యాసకులు ఈ నెల 21 నుండి 30వ తేదీ లోపు పరీక్ష ఫీజు చెల్లించి రశీదును పాఠశాలలో అందజేయాలని ప్రధానోపాధ్యాయుడు, కోఆర్డినేటర్ శోభన్‌బాబు తెలిపారు. వివరాలకు అభ్యర్థులు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## కోదాడ వార్త



## దొరకుంటలో ఘనంగా బోనాల పండుగ

కోదాడ రూరల్, ఆగస్టు 20 ప్రభాతవార్త



మండల పరిధిలోని దొరకుంట గ్రామంలో ముత్యాలమ్మ తల్లి పండుగ(బోనాలు)ను ఆదివారం గ్రామస్తులు ఘనంగా భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బోనాలు ఎత్తుకుని అమ్మవారి ఆలయం వద్దకు చేరుకుని నైవేద్యం, చీరలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లి దీవెనలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని పూజలు నిర్వహించారు.

## వైభవంగా ముత్యాలమ్మ తల్లిబోనాలు

కోదాడ రూరల్, ఆగస్టు 20 ప్రభాతవార్త



మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో ముత్యాలమ్మ తల్లి పండుగను గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బోనాలు ఎత్తుకుని అమ్మవారి ఆలయం వద్దకు చేరుకుని నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లి దీవెనలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాసాని శ్రీనివాసరావు, పిఎసిఎస్ చైర్మన్ నంబూరి సూర్యం, దొంతగాని అప్పారావు, ధనమూర్తి, బాలబోయిన పాపారావు, బాలబోయిన రాజు, కొండా సైదులు, సురేష్, నాగరాజు, నరి సింహారావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వికలాంగులకు ఉచిత బస్‌పాసుల పంపిణీ

చౌటుప్పల్, ఆగస్టు 20 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలంలోని ఎస్.లింగోటం గ్రామంలో దివంగత భారత ప్రధాని రాజీవ్‌గాంధీ 79వ జయంతి వేడుకలను పురస్కరించుకుని గ్రామానికి చెందిన వికలాంగులకు టి.పిసిసి ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి సహకారంతో సమకూర్చిన ఉచిత బస్ పాసులను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు చెవెళ్లి కృష్ణ, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మహిళా కమిటీ మండల అధ్యక్షురాలు ఢిల్లీ చంద్రకళ, రాచకొండ భార్గవ్, మాదగోని శేఖర్, ఎర్ర విక్రమ్‌గౌడ్ తదితరులున్నారు.

# భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు సమిష్టి కృషితో పనిచేయాలి

**-బిజేపి ఎమ్మెల్యే భగీరథ మురుల్యా**

బెల్లంపల్లి, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ బెల్లంపల్లి నియోజకవర్గ కార్యకర్తలంతా సమిష్టి కృషితో పనిచేసి బెల్లంపల్లిలో బిజేపి జెండా ఎగురవేయాలని బిజేపి కర్ణాటక రాష్ట్రంలోని సులియా నియోజకవర్గ ఎమ్మెల్యే భగీరథ మురుల్యా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి నియోజకవర్గానికి ఎమ్మెల్యే ప్రవాస్ యోజనలో భగంగా వారం రోజుల పర్యటనలో భాగంగా బెల్లంపల్లికి విచ్చేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మునిమంద రమేష్ అధ్యక్షతన ఆర్యవైశ్య భవన్‌లో ఏర్పాటు చేసిన బెల్లంపల్లి నియోజకర్గ స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. భారతీయ జనతా పార్టీలో కిందిస్థాయి నుండి వచ్చిన కార్యకర్తలకు తప్పకుండా గుర్తింపు ఉంటుందని నిరుపేద



కుటుంబానికి చెందిన దళిత మహిళనైన నేను ఈ రోజు ఎమ్మెల్యేను అయ్యాను అంటే అది భారతీయ పార్టీలోనే సాధ్యమని పార్టీ గెలుపు కొరకు అందరూ కలిసి పనిచేయాలని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రజలు బిజేపి వైపు చూస్తున్నారని బిజేపి పై నరేంద్రమోడీ ప్రభుత్వం పై ప్రజలకు విశ్వాసం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆమురాజుల శ్రీదేవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యాల ఏమాజీ, జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయులు, అసెంబ్లి కన్వీనర్ రాచర్ల సంతోష్ కుమార్, జాయింట్ కన్వీనర్ రాజు లాల్ యాదవ్, జిల్లా కార్యదర్శులు కే.గోవర్ధన్, మాసు రజిని, కౌన్సిలర్ అనిత యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేశవరెడ్డి, బిజేవైఎం జిల్లా అధ్యక్షుటు పట్టి వెంకటకృష్ణ, నియోజకవర్గంలోని మండలాల అధ్యక్షులు ఇంచార్జిలు జిల్లా పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి సిఓఈ విద్యార్థుల ఉద్యోగ విజయం

**-ఇప్పటికే ఇద్దరు విద్యార్థులకు కానిస్టేబుల్స్ ఉద్యోగం వారి బాటలో మరో ముగ్గురు**

**-విజయాలకు కేరాఫ్‌గా బెల్లంపల్లి సిఓఈ**

బెల్లంపల్లి, ప్రభాతవార్త

ఉన్నత విద్యావకాశాలే కాదు ఉద్యోగాల్లో సైతం సత్తా చాటుతున్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ (సిఓఈ), బెల్లంపల్లి విద్యార్థులు ఆ క్రమంలో ఆదివారం స్టాఫ్ సెలక్షన్ కమీషన్(ఎస్సెస్సీ) ప్రకటించిన జిడి(జనరల్ డ్యూటి) కానిస్టేబుల్స్ ఉద్యోగ ఎంపిక జాబితాలో బెల్లంపల్లి సిఓఈ విద్యార్థులు ఏకంగా ముగ్గురు ఉండటం పట్ల తల్లిదండ్రుల్లో హర్షం వ్యక్తమవుతుంది. ఈ ముగ్గురు కూడా ఎలాంటి కోచింగ్ సెంటర్లకు వెళ్లకుండానే సిఓఈ అధ్యాపకుల సలహాలు, సూచనలతో ఇంటిదగ్గరే ఉండి పలు దశల్లో పరీక్షలకు హాజరుకావడం విశేషం. 2022లో వెలువడిన ఎస్సెస్సీ గిడి నోటిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకున్న రోజు నుండి సొంతంగా ప్రిపేరై 2023 జనవరిలో కంప్యూటర్ బెస్ట్ పరీక్షకు హాజర య్యారు. మే నెలలో ఈవెంట్స్‌లో ప్రతిభ చూపడంతో జూలైలో మెడికల్ టెస్టులకు అర్హత సాధించారు. అనంతరం సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ పూర్తిచేసుకొని ఆగస్టు 21 ఆదివారం ప్రకటించిన తుది ఫలితాల్లో ఉదోనయగం సాధించారు. ఈ సందర్భంగా కళాశాలలో ప్రిన్సిపాల్ ఐనాల సైదులు మాట్లాడుతూ ఓపికతో సాధించాలన్న లక్ష్యంతో తమ ప్రత్యేక ప్రణాళికను పాటిస్తే ఐఐటి, నీట్ వంటి ఉన్నత అవకాశాలే కాకుండా ఉద్యోగాలకు సైతం సొంతంగా ప్రిపైర్ విజయాలు సాధించవచ్చని నిరూపించిన మా విద్యార్థులను చూస్తే గర్వంగా ఉందన్నారు. చుంచు కార్తికేయ గొడిసెల అనీల్, జుజాడి నరేందర్ స్వీట్స్ పంచి



అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఇప్పటికే ఇద్దరు విద్యార్థులు దనుష్ రెడ్డి, బైరాం రాజ్ కుమార్‌లు ఉద్యోగాలు చేస్తున్నారు. వారి బాటలో మరింత మంది ఉద్యోగాలు సాధించడం ఆనందాన్నిస్తుందన్నారు. బెల్లంపల్లి విద్యార్థులు ముగ్గురు ఒకేసారి ఉద్యోగాలు సాధించడం గొప్ప విషయమని సంక్షేమ గురుకులాల కార్యదర్శి డా.నవీన్ నికోలస్ ఐఏఎస్ ఫోన్ ద్వారా ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా జాయింట్ సెక్రటరీ కంభంపాటి శారద, ఓఎస్డి రంగారెడ్డి, ఆర్సీఓ కొప్పుల స్వరూపరాణి, డిసిఓ బాల భాస్కర్ విద్యార్థులను ఫోన్‌లో అభినందించారు.

## ప్రజావాణి కార్యక్రమం మంగళవారంకు వాయిదా

**... జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**

కుమ్రం భీం ఆసిఫాబాద్ ప్రతినిది,ప్రభాతవార్త :



ప్రతీ సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఈనెల 21 సోమవారం నిర్వహించ వలసిన ప్రజావాణి కార్యక్రమాన్ని అనివార్య కారాణాల వలన ఈనెల 22 మంగళవారంకు వాయిదా వేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని తెలిపారు.

## రెండవ టెట్ నమూనా పరీక్షకు విశేష స్పందన

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :



ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కోనేరుచారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన రెండవ టెట్ నమూనా పరీక్షకు విశేష స్పందన లభించినట్లు ట్రస్టు నిర్వాహకులు తెలి పారు. ముందుగా టెట్ నమూనా పరీక్ష పత్రాలను ట్రస్టు నిర్వాహకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టెట్ నమూనా పరీక్షలను అభ్యర్థులు సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్ణచందర్‌రావు, రవి, రమేష్, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నబాహు సాటే చేసిన సేవలు ఆదర్శనీయం

జైనూర్,ప్రభాతవార్త :

లోక్ సాహిరి సాహిత్య సామ్రాటన అన్నాబాహుసాటే చేసిన సేవలు ఆదర్శనీయమని లక్ష్మణ్‌యాదవన; జంగాం సర్పంచ్ శ్యామ్‌రావు అన్నారు. మండలంలోని జంగాం పంచాయతీలో ఆదివారం అన్నాబాహుసాటే 103వ జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం జంగాంలో అన్నబాహుసాటే విగ్రహ ప్రతిష్టాపనకు వారు భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆనాటి కాలంలో అన్న బాహుసాటే చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజల ముందుకు వెళ్లాలని ఆయన ఆశయ సాధన కోసం కృషిచేయాలని అన్నారు. భావితరాల తెలిసే విధంగా ఇలాంటి జయంతి కార్యక్రమాలు నిర్వహించాలని వ ఆరు కోరారు. ఈ కార్యక్రమంలో మాంగ్ సమాజ్ కొమురం భీం జిల్లా అధ్యక్షులు పుల్లారే విజయ్‌కుమార్, గౌరవ అధ్యక్షులు మావాలే దత్త, జిల్లా ఉపాధ్యాక్షులు ఘటే రామారావు, మోరే శివాజి, చంద్రకాంత్ సవంతి, గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



వేములవాడ పట్టణంలో రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో తిప్పాపూర్‌లోని రాజీవ్‌గాంధీ విగ్రహానికఇ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధృవతార, ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి, నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు, యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన సంస్కరణ కర్త రాజీవ్‌గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు చిలుక రమేష్, పాత సత్యలక్ష్మి, సంగ స్వామి యాదవ్, ముడికె చంద్రశేఖర్, కనికరపు రాకేష్, నీలం గురవయ్య, సూగూరి లక్ష్మీనాగభూషణం, నాగుల రాము, కూర దేవయ్య, నాగుల విష్ణు, తూము సంతోష్, అక్కనపెల్లి నరేష్, లింగంపల్లి కిరణ్, బైరగోని చిరంజీవి, నాగుల మహేష్, గడ్డం రేణుక, పందిర్ల దేవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ కార్మికుల నూతన కమిటీ సమావేశం

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



వేములవాడలో ఏఐటీయుసి ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజన్న సిరిసిల్ల కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల మిషన్ భగీరథ కార్మికులు ఏఐటియుసిలో చేరారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, అధ్యక్షులు అజ్జా వేణు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ప్రతి ఇంటికి సురక్షితమైన మంచినీటిని అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీథ పేరుతో మహాత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, ఈ మిషన్ భగీరథ లక్ష్య సాధన కోసం అహర్నిశలు పనిచేస్తున్న మిషన్ భగీరథ కార్మికులకు కాంట్రాక్టర్లచే కాకుండా నేరుగా ప్రభుత్వమే వారి జీతాలు చెల్లిస్తూ ప్రభుత్వక ఆరినమకులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.

## గ్రామాల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

జైనూర్, ప్రభాతవార్త :

గ్రామాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర ఎండీపీ పరిశీలకులు లక్ష్మణ్ అన్నారు. ఆయన ఆదివారం మండలంలోని ఉషగా



ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి గ్రామాల్లో సందర్శించి ప్రభుత్వ పరంగా అందుతున్న వైద్య సేవల గురించి ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన వైద్య ఉద్యోగులతో మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేయకూడదని ఎండీపీ కార్యక్రమాలు విస్తృతం చేయాలని అన్నారు. వైద్య ఉద్యోగులు వారి సబ్ సెంటర్ల వారిగా రోజు పర్యవేక్షణ చేస్తూ వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా శాఖ సబ్ యూనిట్ అధికారి జాదవ్ గణేష్ హెచ్ఈఓ జాదవ్ రమేష్, సూపర్‌వైజర్ జంగు, ఏఎన్ఎంలు , ఆశా వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్‌జి కళాశాల మైదానంలో ప్రధాని మోదీ క్రికెట్ టోర్నమెంట్

*నల్లగొండ అర్బన్, ఆగస్టు 20 ప్రభాతవార్త*

దేశ ప్రధాని నరేంద్ర మోదీ తొమ్మిది సంవత్సరాలు పాలన పూర్తి చేసుకున్న సందర ంగా నరేంద్ర మోదీ పుట్టిన రోజు(సెప్టెంబర్ 17)ను పురస్కరించుకుని ఆదివారం స్థానిక ఎన్‌జి కళాశాల మైదానంలో నమో కప్ క్రికెట్ టోర్నమెంట్‌ను కర్నాటక రాష్ట్రం ఖానాపూర్ ఎమ్మెల్యే విఠల్ సోమన్న జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని మోదీ ఖేలో భారత్ అనే నినాదంతో యువతను క్రీడలపై మక్కువ పెంచుకునే విధంగా ప్రోత్సహిస్తున్నారు. క్రీడలతో యువత ధృడంగా ఆరోగ్యవంతంగా ఉండడంతో దేశ భవిష్యత్ నిర్మాణంలో కూడా పాలుపంచుకోవడానికి భాగస్వాములు అవుతారని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్రశేఖర్, గార్లపాటి జితేందర్‌కుమార్, కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి,



ఒరుగంటి రాములు, పోతేపాక సాంబయ్య, షేక్ బాబా, ఐతరాజు సిద్దు, గడ్డం మహేష్, దాసరి ఈశ్వర్, గోపి, నరేందర్‌రెడ్డి, ఆవుల మధు, బలరాం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉన్నతి కార్యక్రమం

*నల్లగొండటౌన్ ఆగస్ట్ 20 ప్రభాతవార్త*

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, తెలంగాణ రాష్ట్ర ఆదర్శపాఠశాలలు, కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో 6నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల విదా ్యభివృద్ధికి ఈ విద్యాసంవత్సరం నుండి ఉన్నతి కార్యక్రమాన్ని 10వ తరగతి విద్యార్థుల కొరకు లక్ష ్య కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం భిక్షపతి ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాలల్లో పూర్తిస్థాయిలో అమలు చేయటకు గాను రాష్ట్రస్థాయిలో నలుగురు ప్రధానోపాధా ్యయులకు, సబ్జక్ట్‌కు నలుగురు ఉపాధ్యాయుల చొప్పున 28మంది ఉన్నత పాఠశాలల ఉపాధా ్యయులకు జిల్లా రీసోర్స్ పర్సన్లుగా రాష్ట్రస్థాయిలో మూడు రోజుల శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతరం వీరు జిల్లాలోని ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా తొలుత 226 మంది ప్రధానోపాధ్యాయులకు, 17మంది



ప్రిన్సిపాల్స్‌కు, 28మంది కెజిబివి, యుఆర్ఎస్ ప్రత్యేక అధికారులకు రెండు విడతలుగా మూడురోజుల శిక్షణను స్థానిక డైట్ కళాశాల, నల్లగొండనందు 21 ఆగస్ట్ నుండి 28 ఆగస్ట్ 2023 వరకు ఇవ్వనున్నట్లు తెలిపారు. తర్వాత 2976మంది ఉపాధ్యాయులకు ది.29 ఆగస్ట్ 2023 నుండి 18 సెప్టెంబర్ 23 వరకు 4 విడతలలో శిక్షణ ఇస్తారని తెలిపారు. పాఠ్యపుస్తకాల ఆధారంగా తగు బోధనాభ ్యసన ప్రణాళికలు తయారు చేసుకొని విద్యార్థులకు ఆయా సబ్జక్టులలో కావలసిన స్థాయిలో నేర్పిస్తూ, ఆశించిన అభ్యసన స్థాయిలు సాధించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. దీనికిగాను ఉపాధ్యాయులు ప్రణాళికలు తయారు చేసుకొనుట, తరగతిలో అమలుపరుచుట, విద్యార్థి స్థాయిల వారీగా బోధన చేపట్టుట, అభ్యసనకు మరింత ప్రాధాన్యత ఇవ్వవలసి ఉంటుందన్నారు. 10వ తరగతి విదా ్యర్థులు ఉత్తమ ఫలితాలు సాధించుటకుగాను ఈ విద్యాసంవత్సరం నుండి అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో లక్ష్య కార్యక్రమాన్ని నిర్వహించ నున్నారు. ఇట్టి శిక్షణ కార్యక్రమాలకు అందరు ప్రధానోపాధ్యాయులు, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో బోధిస్తున్న ఉపాధా ్యయులందరు విడతలవారీగా తప్పక హాజరు కావలసిందిగా కోరారు. ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాలను పర్యవేక్షించుటకు సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ ఆర్.రామచందర్‌ను నియమించినట్లు తెలిపారు.

# సాంకేతిక విప్లవం ఘనత రాజీవ్‌గాంధీదే

## పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి

*కట్టంగూర్, ఆగస్టు 20 ప్రభాతవార్త*

దేశానికి సాంకేతిక విప్లవం తీసుకువచ్చిన ఘనత భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీదేనని కట్టంగూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెరుకు యాదగిరి పేర్కొన్నారు. రాజీవ్‌గాంధీ 79వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం మండలకేంద్రంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చెరుకు యాదగిరి మాట్లాడుతూ భారతదేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, టెలీకమ్యూనికేషన్ లాంటి సాంకేతిక విప్లవం రాజీవ్‌గాంధీ తీసుకువచ్చారన్నారు. ఐటీ రంగానికి ముందుచూపుతో పునాదులు వేయడంతో దేశం ఈరోజు సాంకేతిక పరంగా ముందుకు పోతుందని పేర్కొన్నారు.73,78 పంచాయితీ రాజ్ చట్టం తెచ్చి ఓబీసీలకు గ్రామీణ స్థాయివరకు అధికార వికేంద్రీకరణ రాజీవ్‌గాంధీ ద్వారానే సాధ్యమైందని స్పష్టం చేశారు.దేశ ప్రజల శ్రేయస్సుకోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయని నాయకుడు రాజీవ్‌గాంధీ అని,ఆయన సేవలు భారత దేశ యువతకు ఆదర్శమన్నారు.రాజీవ్ ఆశయాల సాధనకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని



పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు కొంపెల్లి యాదయ్యగౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, యర్కల లక్ష్మీనారాయణగౌడ్, వార్డుసభ్యులు ఊట్కూరు లక్ష్మీశ్రీనివాస్, మండల నాయకులు బండారు ఆనంద్, కాపుగంటి నరేష్.మాంద్ర రాము, ఐతగోని మల్లికార్జున్,నర్సింగ్ వెంకన్న, ఐతగోని వెంకన్న,పామనగుండ్ల నవీన్, చెరుకు నాగరాజు,అల్లుబెల్లి వంశీరెడ్డి,మేడి రమేష్ పాల్గొన్నారు.

# గిరిజన మహిళపై దాడిచేసిన పోలీసులను విధులనుండి తొలగించాలి

## ...కొర్ర రాంసింగ్ నాయక్

*దేవరకొండ,20,ప్రభాతవార్త:*

ఈ నెల 15న హైద్రాబాద్‌లోని ఎల్బీనగర్ వద్ద దేవరకొండ మండలం పాత్లవత్ తండాకు చెందిన లక్ష్మి అనే గిరిజన మహిళను విచారణ పేరుతో అర్థరాత్రి అమానుషంగా దాడి చేసిన పోలీస్ అధికారులను ప్రభుత్వం సర్వీస్‌నుంచి తొలగించాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం ఆయన హైద్రాబాద్‌లోని శ్యామ్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న లక్ష్మిని పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన వెంట రాష్ట్ర కార్యదర్శి, ప్రతాప్‌నగర్ సర్పంచ్ లక్ష్మి,మైనంపల్లి ఎంపిటిసి కొర్ర గౌతమి,మధు,ప్రవీణ్ ,తదితరులు ఉన్నారు.



# నల్లగొండ వార్త

# ఘనంగా శిలా ధ్వజస్తంభ యంత్రి ప్రతిష్ట మహోత్సవం

*నల్లగొండ అర్బన్, ఆగస్టు 20 ప్రభాతవార్త*



నల్లగొండ పట్టణంలోని హైద్రాబాద్ రోడ్డులోని పాత వెంకటేశ్వర కాలనీలో మాజీ మున్సిపల్ చైర్మన్ పుల్లె ంల వెంకటనారాయణగౌడ్ నివాసంలో ఆదివారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థానంలో నూతన శిలా ధ్వజస్తంభ యంత్ర ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం పండితులు శానకొండ శివ కుమార్‌శర్మ, పోతులపాటి మణికంఠశర్మలు, శైవగమోక ప్రకారంగా రేణుక ఎల్లమ్మ కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా మహా పూర్ణాహుతి, ప్రాణ ప్రతిష్ట, కుంభాభిషేకం, శాంతి కళ్యాణం నిర్వహించారు. అనంతర ం అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు మండలంలో ఎమ్మెల్యే చిరుమర్తి పర్యటన

*కట్టంగూర్,ఆగస్టు 20 ప్రభాతవార్త*



మండలంలోని దుగినవెల్లి,కలిమెరలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పర్యటించ నున్నట్లు బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు ఏడుకొండలు అందించిన వివరాల ప్రకారం తొలుత దుగినవెల్లిలో సిసి రోడ్లకు శంకుస్థాపన చేస్తారని, అనంతరం కలిమెరలో 33కెవి సబ్‌స్టేషన్‌కు ఎమ్మెల్యే చిరుమర్తి శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.

# పరడలో ఘనంగా బోనాల పండుగ

*కట్టంగూర్, ఆగస్టు 20 ప్రభాతవార్త*



మండలంలోని పరడలో ఆదివారం గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో శ్రీకంఠమహేశ్వరస్వామి,రేణుక ఎల్లమ్మ,వనం మైసమ్మ తల్లులకు బోనాలను సమర్పించారు.ఈ సందర్భంగా అమ్మవార్లకు బోనాలను సమర్పించి భక్తులు తమ కోర్కెలను కోరి, మొక్కులను చెల్లించుకున్నారు. ఈకార్యక్రమంలో కట్టంగూర్ సింగిల్‌విండో డైరెక్టర్, తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి బద్దం శ్రీనివాస్‌గౌడ్, మాజీ వైస్ ఎంపిపి కొండ యాదయ్య గౌడ్, గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు బద్దం రాములుగౌడ్, కొలిపాక యాదయ్యగౌడ్,దండంపల్లి నరసింహగౌడ్,బద్దం నరసింహగౌడ్, గౌడ సంఘం నాయకులు బద్దం బిక్షంగౌడ్, దండంపల్లి రాములుగౌడ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో హాట్ కేక్‌లా నకిరేకల్ నియోజకవర్గం....



నార్కట్‌పల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త

రానున్న ఎన్నికల నేపథ్యంలో జిల్లా రాజకీయాలు వేడెక్కుతున్నాయా.. నకిరేకల్ నియోజకవర్గం హాట్‌కేక్‌లా మారిందా.....అటు బిఆర్ఎస్, ఇటు కాంగ్రెస్ రెండు పార్టీల నాయకుల్లో కూడా ఈ స్థానం కోసం పోటీపడాలని ఎదురుచూస్తున్న ఆశావహులు ఎంతో మంది ఉన్నారు.నకిరేకల్ నియోజకవర్గం ఎస్సీ రిజర్వేన్ కావడంతో మొదటి నుండి పార్టీలకు సేవలందిస్తున్న నాయకుల్లో ఆ కేటగిరికి చెందిన వారిలో చాలామంది ఈ టిక్కెట్టుపై ఆశపడుతుండడం గమనార్హం.కానీ చివరికి ఎవరికి టిక్కెట్టు లబిస్తుందో అన్న ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.కాగా గత 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శిష్యునిగా వారికి నమ్మినబంటుగా ఉంటూ మండలంలో పార్టీ ఓటుశాతం పెంచడంలో, అదే విధంగా పార్టీ విజయానికి కృషి చేసిన జిల్లా నాయకులు నేతగాని కృష్ణయ్య నియోజకవర్గ టిక్కెట్టును ఆశించడంతో పాటు తనకే ఈ సారి అవకాశం వస్తుందని గట్టి నమ్మకంతో ఉన్నారు.విద్యార్థి నాయకునిగా , యువజన నాయ కునిగా, చెర్వుగట్టు గ్రామ సర్పంచ్‌గా, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నో పదవులు చేపట్టి విజయవంతంగా ఆయా పదవులను నిర్వహించి పార్టీ గెలుపుకు కృషి చేసిన ఆయనపై కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టిసారిస్తున్నట్లు ఊహాగానాలు వినబడుతున్నాయి. నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా టిక్కెట్టు ఆశిస్తున్న దైద రవీందర్, కొండేటి మల్లయ్య, చెరుకు లక్ష్మి, నల్లగాటి ప్రసన్నరాజ్, వేదాసు వెంకయ్య, వేదాసు శ్రీధర్ ఇలా ఎంతో మంది ఆశ పడుతున్నా తన సొంత మండల నాయకుడు, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే నేతగాని కృష్ణయ్యకు కోమటిరెడ్డి అండతో టెక్కెట్టు లభిస్తుందనే ధీమాతో ఉన్నారు.ఒక రకంగా హాట్‌కేక్‌లా మారిన నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పార్టీ ఎవరిని ప్రకటిస్తుందో వేచి చూడాలి మరి.ఇప్పటివరకు మండలంనుండి పార్టీ టిక్కెట్లు పోందిన ఏ అభ్యర్థి అయినా విజయం సాధించారు కాబట్టి ఈ కోణంలో కూడా ఆయన అభ్యర్థిత్వానికి మరింత బలం చేకూరుతుందని పలువురు నాయకులు కూడా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## దళిత బందు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి: గోలి ప్రభాకర్

కేతేపల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త:

ఎన్నికల్లోగా జిల్లా వ్యాప్తంగా ఉన్న దళితులు అందరికి దళిత బంధు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి అని గోలి ప్రభాకర్ డిమాండ్ చేసారు ఆదివారం ఉదయం నకిరేకల్ నియోజకవర్గం కేతేపల్లి మండలం దళిత బందు ఉద్యమ కార్యాచరణ ఇంచార్జి చినేని జానీ ఆధ్వర్యంలోని గుడివాడ గ్రామంలోని ఎస్సి కాలనీలో పర్యటించారు. ఎస్సీ కాలనీ ఉన్న ఎస్సీల చేత దళిత బందు దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర బిఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీలను దళిత బందు ఆశ చూపి ఓట్లు రాబట్టుకోవాలని చూస్తుందని ఇప్పటికే మోసం మాటలతో రెండుసార్లు అధికారలోకి వచ్చిందని అన్నారు. అధికారంలో ఉండి కూడా దళితులను మాయ మాటలతో మభ్య పెడుతూ కాలం వెళ్ళబుచ్చి తిరిగి మూడోసారి



ఎన్నికలు రాగానే దళితులకు దళిత బందు ఇస్తామని చెబుతున్నారు. ఈసారి దళితులు కెసిఆర్ మాటలను నమ్మే ప్రసక్తే లేదన్నారు. నల్లగొండ జిల్లా ఎస్సీలు అందరికి దళిత బందు ఇచ్చేవరకు బిజెపి పోరాటం చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రాచకొండ గోపి తదితరులు పాల్గొన్నారు.

## తోటి డ్రైవర్ కుటుంబానికి మేమున్నామంటూ

చిట్యాలరూరల్,ఆగస్ట్ 20, ప్రభాతవార్త



ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఓ లారీ డ్రైవర్ కుటుంబానికి తోటి లారీ డ్రైవర్లు మేమున్నామంటూ ఆర్థిక భరోసాన్నిచ్చి అండగా నిలిచారు. చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ కొండ ప్రసాద్ గౌడ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడి స్వగృహంలో కుటుంబ సభ్యులు ఆదివారం దశదినకర్మ నిర్వహించారు.ఈకార్యక్రమానికి హరిహర అంబికా ఆంజనేయ లారీ డ్రైవర్స్ యూనియన్‌సభ్యులు హాజరై తమ యూనియన్ సభ్యుడైన ప్రసాద్ గౌడ్ చిత్రపటానికి పూలువేసి అంజలి ఘటించారు.అనంతరం యూనియన్‌సభ్యులు తలా కొంత జమచేసిన రూ. 50వేల నగదును మృతుడి తల్లిదండ్రులకు ఆర్థిక సాయంగా అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు.నగదు అందజేసిన వారిలో ఆయూనియన్ అధ్యక్షుడు కొత్త వెంకటేశంగౌడ్, ఉపాధ్యక్షుడు మెట్టు నర్సింహా,గురిజ సుధాకర్, వీరమల్ల రాములు, పాకాల నర్సింహా,కొత్త భాస్కర్‌గౌడ్,మామిడి అశోక్‌గౌడ్,ఆవుల సత్తయ్య,కొత్త మల్లేష్, పల్లపు వెంకన్న, చిట్టిపోలు శివ, మల్లేష్ పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ 79వ జయంతి


కేతేపల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త:



ఘనంగా భారతరత్న రాజీవ్ గాంధీ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 79వ జయంతి వేడుకలు కేతేపల్లి మండలంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ దైద రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. దేశంలో టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చిన దేశాన్ని కంప్యూటర్ యుగంలో ముందుకు నడిపించిన సంస్కరణలు తీసుకొచ్చి బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగేలా ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన భారతదేశాన్ని అభివృద్ధి చేసిన దేశాలు వరుసల నిలబెట్టినారు. కార్యక్రమంలో టిపిసిసి మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి యూసుఫ్ జానీ, కేతేపల్లి గ్రామశాఖ అధ్యక్షులు భయ్యా ముత్తయ్య యాదవ్ చీకటిగూడెం గ్రామశాఖ అధ్యక్షులు కోట శ్రీనివాస్ గ్రామశాఖ కార్యదర్శి దోమలపల్లి రాములు ఆటో యూనియన్ నెంబర్ దాసరి ఉప్పల ఎల్లయ్య బందా చిన్నప్ప తండు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కు అందజేత

కట్టంగూర్, ఆగస్టు 20 ప్రభాతవార్త



మండలకేంద్రానికి చెందిన నాగోజు పాండరి అనారోగ్యంతో మృతి చెందడంతో సిఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.36వేల విలువైన చెక్కును ఆదివారం బిసిడిఎఫ్ యూత్ అధ్యక్షులు,తెలంగాణ గౌడ సంఘం జిల్లా నాయకులు గుండాల మల్లేష్‌గౌడ్ చేతుల మీదుగా పాండరి కుటుంబా నికి అందజేశారు. ఈకార్యక్రమంలో నాగోజు శ్రీకాంత్, యర్కల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

చిట్యాల రూరల్, ఆగస్టు 20 ప్రభాతవార్త



తెలంగాణ విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్ష కింద పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించి కనీస పే స్కేల్‌ను అమలు చేయాలని తెలంగాణ సమగ్ర కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బోయ శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులైన సిఆర్‌పిలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్లు, సిస్టం ఎనాలసిస్టులు, ఐఈఆర్‌పి, మెసెంబర్లు, కెజిబివిల్లోని సిఆర్‌టిలందరినీ క్రమబద్ధీకరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంట్రాక్టుతో పాటు ఇతర హోదాలలో పనిచేస్తున్న 22 వేల మంది ఉద్యోగులు గత 21 ఏళ్లుగా విధులు నిర వ్రహిస్తున్నా కనీస వేతనం కూడా తమకు అందడం లేదన్నారు. కష్టానికి తగిన ప్రతిఫలం దక్కకపోగా ఉద్యోగ భద్రత కూడా లేకపోవడంతో తాము అనేక కష్టాలను ఎదుర్కొంటున్నామని తెలిపారు. వీటితో పాటు ఆరోగ్య భీమా, ప్రమాద భీమా సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. 22 వేల మంది నిరుపేద కుటుంబాలకు చెందిన వారేనని, తమ ఆర్థిక, సామాజికపరమైన స్థితిగతులను దృష్టిలో ఉంచుకుని ఉంచుకుని ప్రభుత్వం తమను క్రమబద్ధీకరించాలని కోరారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ 79 జయంతి వేడుకలు

నకిరేకల్,ఆగస్టు 20 ప్రభాతవార్త :



్రభారతరత్న స్వర్గీయ రాజీవ్‌గాంధీ 79వ జయంతి వేడుకలను నకిరేకల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్ర పటానికి కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ పూల మాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు.. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ దైద స్వప్న, గార్లపాటి రవీందర్‌రెడ్డి, బొబ్బల నర్సిహ్మారెడ్డి, నకిరేకంటి మంగమ్మ, దేవిక, దీకొండ ధనమ్మ తదితరులు ఉన్నారు.

## శరవేగంగా సిసి రోడ్డు పనులు

నార్కట్‌పల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని 13వ వార్డులో సిసి రోడ్డు పనులు శరవేగంగా సాగుతున్నాయి.గ్రామంలోని ప్రతి వార్డులో కూడా సిసి రోడ్డు వేయించి వార్డు ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య కృషి చేస్తున్నారని పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి అన్నారు.ఆదివారం స్థానిక నాయకులు పసునూరి శ్రీనివాస్ , మట్టిపల్లి రాజు, సిబ్బంది మరియు వార్డు ప్రజలతో కలిసి రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. పట్టణంలోనేకాదు మండలంలోని అన్ని వార్డులలో కూడా సిసి రోడ్లు వేయించిన ఘనత మన ఎమ్మెల్యే చిరుమర్తిదేనని ఆయన అన్నారు.

# అభివృద్ధిలో అద్భుతాలు సాధించాలి



కలెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న సీఎం కెసిఆం

కార్యాలయ భవన నిర్మాణంలో భాగస్వాములైన ఆర్అండ్బి ఇంజనీర్లను శాలువాలతో సత 2రించారు. పురోహితులు ముఖ్యమంత్రికి పూర్ణకుంభం, వేదమంత్రాలతో స్వాగతం పలికారు. పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. కలిసి పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని అభివృద్ధిలో అద్భుతాలు సాధించవచ్చన్నారు. సూర్యాపేట జిల్లా ఏర్పడడం చరిత్ర అన్నారు. ఇప్పటి వరకు 23 జిల్లాల కలెక్టర్ కార్యాలయాల సముదాయాలను ప్రారంభించుకున్నట్లు తెలిపారు. రెండు రోజుల్లో మెదక్ జిల్లాలో 24వ జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సముదాయాలను ప్రారంభించుకోబోతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో శాశ్వత కలెక్టర్, ఎస్పీ కార్యాలయాల నిర్మాణాల పట్ల ఎంతో మంది ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారని, పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ, సెక్రటేరియట్ కార్యాయాలు కూడా ఈ స్థాయిలో లేవన్నారు. మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఉద్యోగులను ఈ సందర్భంగా అభినందించారు. సాధించిన ప్రగతితో ఆగవద్దని నిరంతరం శ్రమిస్తే అభివృద్ధిలో అద్భుతాలు సాధించవచ్చన్నారు. సామాజిక, ఆర్థిక అసమానలు తగ్గిపోయి అందరూ ఉన్నతంగా జీవించే పరిస్థితులు రావాలన్నారు. తెలంగాణలో ఆకలి చావులు, పస్తులు, ఆత్మహత్యలు లేవని, మిషన్ భగీరథతో పట్టుబట్టి నీళ్లు తీసుకువచ్చామన్నారు. దుశ్చర్ల సత్యనారాయణ ఫ్లోరోసిస్ అనే మహమ్మారిని రూపుమాపాలని బ్యాంకు ఉద్యోగానికి రాజీనామా చేసి సమాజం కోసం పోరాడారని, ప్రధాన మంత్రి దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు గుర్తు చేశారు. ఎందరో పోరాటాల ఫలితంగా రాష్ట్రం ఏర్పడిందన్నారు. జీరో ఫ్లోరోసిస్ రాష్ట్రంగా తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం సర్టిఫికెట్ ఇచ్చిందని, ఈ ఘనత మిషన్ భగీరథ ఇంజనీర్లు, సిబ్బందికి దక్కుతుందన్నారు. రాష్ట్రంలో ఉన్న ఆసుపత్రులు, మెడికల్ కళాశాలలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సూర్యాపేట మెడికల్ హబ్గా రూపుదిద్దుకుంటుందన్నారు. వైద్య కళాశాలలో 600 మంది ఎంబిబిఎస్, పోస్టు గ్రాడ్యుయేట్స్ 14 మంది, బిఎస్సీ పారామెడికల్ 29 మంది విద్యార్థులు చదువుకునే అవకాశం కలిగిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కళాశాల విద్యార్థులతో కొంత సేపు మాట్లాడారు. ప్రిన్సిపాల్, సిబ్బంది ముఖ్యమంత్రిని సన్మానించి మెమొంటోతో సత్కరించారు. జిల్లా పోలీస్ కార్యాలయ భవనాన్ని ప్రారంభించి ఎస్పీ రాజేంద్రప్రసాద్ను ఎస్పీ సీటులో కూర్చోబెట్టారు. ముఖ్యమంత్రికి హోం మంత్రి మహిమూద్అలీ, డిజిపి అంజన్కుమార్ యాదవ్, ఎస్పీ రాజేంద్రప్రసాద్ తదితరులు ముందుగా పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డును ప్రారంభించి



జిల్లా పోలీస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కెసిఆర్

మాట్లాడుతూ అన్ని రకాల కూరగాయలు, ఆకుకూరలు లభించనున్నందున ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ముఖ్యమంత్రి విజన్ మేరకు మార్గదర్శకంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు అభివృద్ధి కోసం పనిచేస్తున్నారన్నారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయ భవనాన్ని ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగుల స్నేహపూర్వక ప్రభుత్వమని, 2014లో ఇంక్రిమెంట్ మంజూరు చేయగా ఏడు సంవత్సరాల్లో రెండు పిఆర్సిలు అమలు చేసింది తెలంగాణ ప్రభుత్వమన్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీస్ను క్రమబద్ధీకరణ చేసినట్లు పేర్కొన్నారు. విఆర్ఎలను కూడా పలు శాఖల్లో సర్దుబాటు చేసినట్లు, ప్రొహిబిషన్లో ఉన్న 12769 మంది జూనియర్ పంచాయితీ కార్యదర్శుల పనితీరు మదింపు చేసి రెగ్యులరైజ్ చేస్తున్నట్లు తెలిపారు. ఉదయం 11:30 గంటలకు సూర్యాపేటకు చేరుకోవాల్సిన ముఖ్యమంత్రి 2:35 గంటలకు చేరుకున్నారు. హెలిప్యాడ్ వద్ద మంత్రులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి కెసిఆర్కు ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి మూడు గంటలు ఆలస్యంగా రావడంతో సభకు వచ్చిన పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు నిరీక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్రెడ్డి, మంత్రులు నిరంజన్రెడ్డి, ప్రశాంత్రెడ్డి, జడ్పీ చైర్పర్సన్ గుజ్జా దీపిక యుగంధర్రావు, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, డిజిపి అంజన్కుమార్, శాసనమండలి సభ్యులు ఎంసి కోటిరెడ్డి, శాసనసభ్యులు భూపాల్రెడ్డి, రమావత్ రవీంద్రకుమార్, చిరుమర్తి లింగయ్య, పైళ్ల శేఖర్రెడ్డి, నోముల భగత్, భాస్కర్, కూసుకుంట్ల ప్రభాకర్రెడ్డి, గాదరి కిషోర్కుమార్, బొల్లం మల్లయ్యయాదవ్, శానంపూడి సైదిరెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ అన్నపూర్ణ, అడిషనల్ కలెక్టర్ ప్రియాంక, పోలీస్ హౌజింగ్ కార్పోరేషన్ చైర్మన్ దామోదర్, డిజిపి రాజీవ్ రతన్, ఇంటలిజెన్స్ అడిషన్ డిజిపి అనిల్కుమార్, ఐజి చంద్రశేఖర్, ఐఎస్ డబ్ల్యుఎస్ ఐజి ఇక్బాల్, డిఐజి చౌహాన్, మార్కెటింగ్ శాఖ కార్యదర్శి రఘునందన్రావు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్రెడ్డి, విద్యాశాఖ సంచాలకులు రమేష్రెడ్డి, టిఎస్ఎంఎస్ ఐడిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కౌటిల్య, చీఫ్ ఇంజనీర్ రాజేంద్రకుమార్, దేవేంద్రకుమార్, డిఎంహెచ్వో హర్షవర్ధన్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శారద, సహాయ సంచాలకులు పద్మావతి తదితరులు పాల్గొన్నారు. అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభానికి ముందు ముఖ్యమంత్రి ట్యాంకు బండు మీదుగా మహా ప్రస్థానాన్ని పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డులో పూజలు నిర్వహించిన అనంతరం మార్కెట్ అంతా కలియ తిరుగుతూ రైతులు ఏర్పాటు చేసిన కూరగాయలు,



పూజల్లో పాల్గొన్న దృశ్యం



మెడికల్ కళాశాలను ప్రారంభిస్తున్న దృశ్యం




అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి కెసిఆర్



మార్కెట్లో కూరగాయాలను పరిశీలిస్తున్న దృశ్యం

ఆకుకూరలను సీఎం పరిశీలించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అధికారులు, ఉద్యోగులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.













# ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రారంభించిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు

**సూర్యాపేట,ఆగస్టు 20,ప్రభాతవార్త :**

సూర్యాపేట పట్టణం లో ప్రభుత్వ వైద్య కళాశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదివారం ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గుజ్జు దీపికా యుగంధర్ రావు, శాసనమండలి సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, తుంగతుర్తి , కోదాడ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్, బొల్లం మల్లయ్య యాదవ్, టీఎస్ ఎంఎస్ఐడిసి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ లు ఉన్నారు. వైద్య కళాశాలతో పాటు ప్రధాన భవనాలను 22 ఎకరాల్లో నిర్మించడం జరిగింది. 500 కోట్ల వ్యయంతో ప్రభుత్వ వైద్య కళాశాల, 156 కోట్ల వ్యయంతో కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు వసతి గృహాలు, బోధన, బోధనేతర సిబ్బందికి నివాస భవనాలు నిర్మించడం జరిగింది. వైద్య కళాశాలలో 600 మంది ఎంబీబీఎస్, పోస్ట్ గ్రాడ్యుయేట్ 14, బిఎస్సి పారామెడికల్ 39 మంది విద్యార్థులు చదువు కునే అవకాశం వుంది ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు, వైద్య విద్య శాఖ సంచాలకులు రమేష్ రెడ్డి, టీఎస్ఎంఎస్ఐడిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పీ. కౌటిల్య, చీఫ్ ఇంజనీర్ పి.



రాజేంద్ర కుమార్, సూపరింటెండెంట్ ఇంజనీర్ పి.దేవేంద్ర కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కె.హర్షవర్ధన్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.వి. శారద, సూపరింటెండెంట్ డి.మురళీధర్, కళాశాల సహాయ సంచాలకులు పద్మావతి, వైద్య విద్య శాఖ అధికారులు, సిబ్బంది , వైద్య విద్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం ముఖ్యమంత్రి కళాశాల విద్యార్థిని, విద్యార్థులతో ముచ్చటించారు. వైద్య కళాశాల సిబ్బంది ముఖ్యమంత్రిని మెమెంటో తో సత్కరించారు.

# జిల్లా పోలీస్ కార్యాలయం ప్రారంభించిన సీఎం కేసీఆర్

**సూర్యాపేట,ఆగస్టు 20,ప్రభాతవార్త :**

సూర్యాపేట జిల్లా కేంద్రం లోరూ 38.50 కోట్లతో 20 ఎకరాల్లో 56 వేల చదరపు అడుగుల్లో మూడు అంతస్తుల్లో నూతనంగా నిర్మించిన జిల్లా పోలీస్ కార్యాలయం ను రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్ర శేఖర్ రావు ఆదివారం ప్రారంభించారు.జిల్లా పోలీస్ కార్యాలయం కు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్ర శేఖర్ రావు ముందుగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయం ప్రారంభించి జిల్లా ఎస్.పి.రాజేంద్ర ప్రసాద్ కు పుష్ప గుచ్చం అంద చేసి సీట్లో కూర్చో బెట్టి సి.ఎం.శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్వ మత ప్రార్థనలు నిర్వహించారు. ఆధునాతనం గా నిర్మించిన జిల్లా పోలీస్ కార్యాలయం లో పర్యవేక్షణ కు సి.సి.కెమెరాలు,కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేశారు.సాయంత్రం 4.48 గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయం కు చేరుకున్న ముఖ్యమంత్రికి రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీ,డి.జి.పి.అంజనీ కుమార్,పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు జ్ఞాపికను అందచేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి జి.జగదీశ్ రెడ్డి,రాష్ట్ర రహదారులు,భవనాలు



శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఎస్.నిరంజన్ రెడ్డి,రాష్ట్ర బంధు సమితి అధ్యక్షులు,ఎం.ఎల్.సి పల్లా రాజేశ్వర్ రెడ్డి,రాజ్య సభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్,శాసన సభ్యులు గాదరి కిషోర్ కుమార్,బోల్లం మల్లయ్య యాదవ్, శానంపూడి సైది రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, టి.ఎస్.ఎం.ఎస్. ఐ.డి.సి.చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్,జడ్.పి.చైర్మన్ గుజ్జ దీపికా యుగంధర్,మున్సిపల్ చైర్ పర్సన్ అన్న పూర్ణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సమీకృత వెజ్ ఖీ నాన్ వెజ్ మోడల్ మార్కెట్‌ను ప్రారంభించిన సీఎం

**సూర్యాపేట,ఆగస్టు 20,ప్రభాతవార్త**

:జర్మన్ టెక్నాలజీ అత్యాధునిక వసతులతో కూడిన మోడల్ మార్కెట్లను ముఖ్యమంత్రి కె .చంద్రశేఖర రావు ప్రారంభించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేని విధంగా రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ వారి యొక్క అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు,అనంతరం మార్కెట్ వ్యాపారుల కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక కౌంటర్ల వద్దకు వెళ్లి సంభాషించారు,సూర్యాపేటకు చెందిన గోపగాని నీలమ్మ, జాటోత్ జ్యోతి, ఎస్.కె ఇక్బాల్, బొగ్గు నాగమణి, తదితర కూరగాయల అమ్మకం దారులు (స్ట్రీట్ వెండర్స్) తో మాట్లాడారు, ఈ సందర్భంగా వారు (వ్యాపారులు) మాట్లాడుతూ ఇన్ని రోజులు రోడ్లపై కూరగాయలు అమ్ముకుంటూ అనేక ఇబ్బందులకు గురయ్యామని ఇప్పుడు ఒకే చోట కూరగాయలు అమ్ముకోవడానికి చక్కని అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, ఆర్ అండ్



బి మినిస్టర్ ప్రశాంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, ఎంపీ లింగయ్య యాదవ్, ఏంఎల్ సి పల్లా రాజేశ్వర్ రెడ్డి, గ్యాందరి కిషోర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, డైరెక్టర్ లక్ష్మి భాయ్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**వలిగొండ ప్రభాతవార్త:**

మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రధాని దేశ అభివృద్ధికి సబండ వార్గల అభివృద్ధికి ఆయన హయాంలోని బాటలు వేశారని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, వాకిటి అనంతరెడ్డి, సామా రామ్‌రెడ్డి, తుమ్మల యుగంధర్‌రెడ్డి, బడుగు సత్యనారాయణరెడ్డి, పబ్బు శ్రీనివాస్ గౌడ్, బెలిదె నాగేశ్వర్, పంజాల రమేష్ గౌడ్, ఆరూర్ నరసింహ, బేలెదే శ్రీనివాస్, మునుకుంట్ల అశోక్ గౌడ్, సయ్యద్ బాబా, పర్వతం



నరసింహ, కళ్లెం సాయిలు, ఎదురుగట్ల నరసింహ, అప్పి శెట్టి నరేంద్ర, పూసుకురి లింగస్వామి, గోలుసుల దుర్గ, చిన్నపాక నరేంద్ర, మైసోళ్ల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

# కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు

**పెన్‌పహాడ్, ఆగస్టు 20 ప్రభాతవార్త**



సీఎం కెసిఆర్ పర్యటనను అడ్డుకుంటామన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి పిలుపు మేరకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా అరెస్టు అయిన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను పరిష్కరించలేని కెసిఆర్ సూర్యాపేట జిల్లాకు రావడం ఏమిటని ప్రశ్నించారు. తమ నాయకులు పటేల్ రమేష్‌రెడ్డిని గృహనిర్బంధం చేయడం అమానుషమైన చర్య అన్నారు. అరెస్టు అయిన కాంగ్రెస్ నాయకులు సామ సురేందర్‌రెడ్డి, మామిడి శ్రీను, సురభి వెంకటేశ్వర్లు, మజ్జిగపు నర్సిరెడ్డి, బలరాంనాయక్, రణపంగ వెంకన్న, రణపంగ తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**సూర్యాపేట రూరల్, ఆగస్టు 20 ప్రభాతవార్త**



దివంగత భారత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జమ్మిగడ్డ సమీపంలోని 65వ నెంబర్ జాతీయ రహదారి పక్కన గల రాజీవ్ గాంధీ విగ్రహానికి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, జిల్లా కాంగ్రెస్ నాయకులు శనగాని రాంబాబుగౌడ్‌లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల మధు, రాచకొండ దేవయ్య, ముస్లిం మైనార్టీ నాయకులు సాజిద్‌ఖాన్, గోపగోని గిరిగౌడ్, గుడుగుంట్ల గోవర్ధన్, ఉప్పల మధు, గుణగంటి మధు, సరిగంటటి శ్రీను, పోలగాని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలి

**పెన్‌పహాడ్, ఆగస్టు 20 ప్రభాతవార్త**



మాచారం గ్రామానికి చెందిన పల్లె అశోక్ నూతనంగా ఏర్పాటు చేసుకున్న కిరాణ దుకాణం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముదిరెడ్డి రంగారెడ్డి దుకాణాన్ని ప్రారంభించారు. అనంతరం రంగారెడ్డి మాట్లాడుతూ అశోక్ కష్టపడే మనస్తత్వం ఉన్న మంచి యువకుడని, ఈ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకుని ఆర్థికంగా స్థిరపడాలన్నారు. ఈ కార్యక్రమ అనంతరం సూర్యాపేటలో జరిగే ప్రగతి నివేదన సభకు గ్రామస్తులంతా పెద్ద సంఖ్యలో తరలివెల్లారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొల్లక సైదమ్మ, బొల్లక బొబ్బయ్య, ముదిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపిటిసి నాగునాయక్, మాజీ ఎంపిటిసి పల్లె సైదులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేసి తమకు న్యాయం

## -జంకుతండా గ్రామస్తుల అందోళన




మిర్యాలగూడ రూరల్, ఆగస్టు 20 ప్రభాతవార్త

గత 30 ఏళ్లుగా మిర్యాలగూడ మండలం జంకుతండా గ్రామంలోని ప్రభుత్వ భూమి స్థలంలో 20 కుటుంబాల వారు నివస్తున్నామని అదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వీకుల కాలం నుండి ప్రభుత్వ భూమిలో ఉంటూ వివిధ కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నామని, తమకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇప్పించి న్యాయం చేయాలని ఆ తండాకు చెందిన గ్రామస్తులు పేర్కొన్నారు. ఇటీవల మేము నివస్తున్న భూమిలో గ్రామపంచాయతీ భవనం నిర్మించాలనే ఆలోచనతో మమ్ములను ఖాళీ చేయించే ప్రయత్నం చేయడం సరైంది కాదన్నారు. ఈ విషయాన్ని గతంలో కలెక్టర్‌కు సైతం వినతిపత్రాన్ని అందజేశామని, అయినప్పటికీ మిర్యాలగూడ మండల తహశీల్దార్ కార్యాలయ అధికారులు, తమ స్థలాన్ని ఖాళీ చేయించే ప్రయత్నం చేస్తున్న తరుణంలో తాము హైకోర్టును సైతం ఆశ్రయించామన్నారు. హైకోర్టు అదేశాల ప్రకారం తగు విచారణ చేసి నివాసముంటున్న వారికి న్యాయం చేయాలని చెప్పినప్పటికీ వినకపోవడం జరిగిందన్నారు. ఆ గ్రామ సర్పంచ్, అధికారపార్టీ నేత రవీందర్‌నాయక్ పేదల అధీనంలో ఉన్న భూమిని ప్రభుత్వ భూమిగా, పట్టా భూమిగా చూపి గ్రామపంచాయతీ భవన నిర్మాణం పేరుతో స్వాహా చేసేందుకు కుట్ర చేస్తున్నాడని ఆరోపించారు. ఉన్నత అధికారులు సమగ్ర విచారణ చేసి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బాధితులు బాలాజీనాయక్, హరినాయక్, రామి, శారద, పిక్కి, పద్మ, సీతాలి, సరోజ, రజని తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల దాడిని నిరసిస్తూ..విద్యార్థినిల ర్యాలీ



మిర్యాలగూడ రూరల్, ఆగస్టు 20 ప్రభాతవార్త

హైద్రాబాద్‌లోని ఎల్బీనగర్ వద్ద గిరిజన మహిళను దాడి చేసి హింసించిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని బిసి సంఘం మహిళా జిల్లా కార్యదర్శి బంటు కవిత, బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోతు దశరథనాయక్, మురళిలు డిమాండ్ చేశారు. అదివారం స్థానిక కెవిఎన్ జూనియర్ కళాశాల బాలికలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన కుమార్తె వివాహం కోసం బంధువుల వద్ద నుండి డబ్బులు తీసుకువెళ్తుండగా దొంగ నెపం మోపి రాత్రంతా పోలీస్‌స్టేషన్‌లో ఉంచి విపరీతంగా విచక్షణ రహితంగా మహిళను కొట్టడం అన్యాయమన్నారు. మహిళలపై దాడులు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని, నివారించాల్సిన పోలీసులే హింసిస్తుంటే ఎవరికి చెప్పుకోవాలని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్, కరస్పాండెంట్ తుమ్మల హన్మంతరెడ్డి, వసంత తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత కల్పించాలి



మిర్యాలగూడ క్రైం, ఆగస్టు 20 ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 27న హైద్రాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద జరగనున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర సదస్సు పోస్టర్‌ను అదివారం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు, ఫోరం నాయకులు మారం శ్రీనివాస్, మాలోతు దశరథనాయక్‌లు మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు పెన్షన్ ఇవ్వాలని కోరారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యమకారులకు సంక్షేమ పథకాల మంజూరులో ప్రాధాన్యత ఇవ్వాలని, ఉద్యమకారులకు ఉచిత వైద్యం కోసం హెల్త్ కార్డులు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు పరమేష్, గుడిపాటి కోటయ్యయాదవ్, వెంకటయ్య, కొత్తపల్లి సైదులు, సోలమన్‌రాజు, అశోక్‌కుమార్, బంటు కవిత, మురళి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

## -ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి



మిర్యాలగూడ రూరల్, ఆగస్టు 20 ప్రభాతవార్త

మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ 79వ జయంతి ఉత్సవాలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయం రాజీవ్‌భవన్‌లో కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం రాజీవ్‌చౌరస్తాలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులర్పించారు. అనంతరం పలువు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ అతిపిన్నన్న వయసులోనే ప్రధానమంత్రి పదవి బాధ్యతలు చేపట్టి దేశాన్ని అభివృద్ధి పథకంలోకి తీసుకొచ్చిన మహానాయకుడని, భారతదేశానికి కంప్యూటర్ టెక్నాలజీ తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. యువత, మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలనే దృఢ సంకల్పంతో ఎన్నో సంస్కరణలు చేసినటువంటి మహోన్నత వ్యక్తి రాజీవ్‌గాంధీ అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100 సీట్లకు పైగా గెల్చుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, రామకృష్ణ, వార్డు ఇంచార్జిలు రమేష్‌నాయక్, బల్గూరి శ్రీనివాస్, ముక్కగిరి కాంతయ్య, బంటు వెంకటేశ్వర్లు, మస్తాన్, లింగయ్య, నానక్‌సింగ్, నాగరాజు, షాహిమ్, సతీష్, కాంగ్రెస్ నాయకులు, బివిఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి మండల వివిధ గ్రామాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుల ఎన్నిక

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ శాఖ అధ్యక్షుడుగా జూకంటి మల్లేష్, పెద్దతండ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఉపేందర్, రుస్తాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మహేదర్, చోక తండ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా భుక్యా భాను. బాబుల్ నాయక్ తండ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మౌర్య శివకుమార్, కొండాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా డొంకెన శ్రీహరి యాదవ్, గోపాల్‌పూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా సాయికుమార్ నియామక పత్రం తుర్కపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలు యాదవ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శంకర్ నాయక్, తుర్కపల్లి మండల ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రుస్తాపూర్ ఎంపీటీసీ మోహన్ బాబు, బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు పవన్ బిసి సెల్ మండల అధ్యక్షుడు రామగోని వెంకటేష్, తుర్కపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు సోమల్ల వెంకటేష్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు వల్లెపు రమేష్, పాల్గొన్నారు..




# మూలికా వైద్యం ఎంతో ఉపయోగం: పండిట్ శ్రీనివాస్‌గురూజీ



మిర్యాలగూడ క్రైం, ఆగస్టు 20 ప్రభాతవార్త

తనకు 33ఏళ్ల వయసులో కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఉండడంతో కేరళలోని మూలికా వైదనిపుణుల వద్దకు వెళ్లగా వారి వద్ద శిక్షరికం తీసుకొని మూలికా వైద్యాన్ని నేర్చుకున్నాని మూలికా వైద్య నిపుణులు పండిట్ శ్రీనివాస్‌గురూజీ అన్నారు. అదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకర్లతో మాట్లాడుతూ పురాతన కాలంలో పసరకట్టు, పురుడు పోసే మహిళలు, అదే విధంగా పలు వ్యాధులకు చికిత్స చేసే మూలికా వైద్యులు ఉండేవారన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం మూలిక వైద్యం చేసే వారిని గుర్తించి సర్టిఫికెట్‌ను ఐదేళ్లపాటు అనుమతి ఉండేలా ఇవ్వడం అభినందనీయమని, ప్రస్తుతం ఇంగ్లీష్ వైద్యానికి అలవాటు పడిన ప్రజలు రాబోయే రోజుల్లో ఈ వైద్యం ప్రజలపై ఎలాంటి ప్రభావం చూపదని డబ్ల్యుహెచ్ఓ సైతం తెలిపిందన్నారు. వనమూలికలతో చేసే మూలికా వైద్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి అంతరించిపోతున్న సాంప్రదాయ మొక్కలను సంరక్షించుకుంటూ మూలిక వైద్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ప్రజలకు తక్కువ ఖర్చుతో పలు రోగాలను నయం చేసేందుకు ఈ మూలిక వైద్యం ఎంతో ఉయోగపడుతుందన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన సహకార సంఘ డైరెక్టర్ శంకరాచారి



నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 20 ప్రభాతవార్త

నేరేడుచర్ల సహకార సంఘ డైరెక్టర్ దేవలపల్లి శంకరాచారి బిఆర్ఎస్ పార్టీ నుండి తన సొంత గూటికి కాంగ్రెస్ పార్టీలోకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చినవెంకటరెడ్డి ఆధ్వర్యంలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన శంకరాచారికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్న వెంకటరెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు సురేష్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, పార్టీ నాయకులు నూకల ఎరెడ్డి, పాండునాయక్, జంగిలి వెంకటేశ్వర్లు, ఖాదర్‌ఖాన్, గజ్జల కోటేశ్వరరావు, భారీ సోమయ్య, కొప్పుల శ్రీను, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

తుర్కపల్లి ప్రభాతవార్త:



భారతరత్న మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ 79వ జయంతి సందర్భంగా తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్, మోతిరాం తండా సర్పంచ్ బానోత్ బిమ్లు నాయక్, ముల్కలపల్లి ఎంపీటీసీ దీరావత్ ప్రతిభా రాజేష్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు తలారి అశోక్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డమీది యాదగిరి, కోట సురేష్, బండారి యాదగిరి, యువజన కాంగ్రెస్ మండల నాయకులు పసుల సత్యనారాయణ యాదవ్, బండారి శ్రీనివాస్, పిడుగు రమేష్, కోట భాస్కర్, మహేష్ నాయక్, మహేందర్ నాయక్, దత్తాయపల్లి, ఇబ్రహీంపూర్, మోతీరాంతండా గ్రామాల వార్డు సభ్యులు జేరిపోతుల చంద్రయ్య, గుజ్జుక బాలకృష్ణ, వెంకటేష్ నాయక్, నరేష్ నాయక్, రమేష్ నాయక్, మహేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గుండాలలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

గుండాల ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలూరు రామిరెడ్డి మాట్లాడుతూ.. యువ ప్రధానిగా భారతదేశానికి ఎనలేని సేవలు అందించిన రాజీవ్ గాంధీ జీవితం దేశానికి త్యాగం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద పడిశాల ఎంపీటీసీ కోర్ణ నరేష్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండి.షర్ఫుద్దీన్, సిరాజుద్దీన్, చిందం ప్రకాష్, రామచంద్ర, పొడిచేటి ఎంకన్న, పొన్నగాని నారాయణ, అత్తి



సత్తయ్య, కస్తూరి మధు తదితరులు పాల్గొన్నారు.

## గుండాల ప్రభుత్వ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గుండాల ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009-2010 పదవ తరగతి పూర్వ విద్యార్థుల బ్యాచ్ సమ్మేళనం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో చదువుకున్న విద్యార్థుల, ఉపాధ్యాయుల మధ్య జరిగిన సంఘటనను గుర్తుకు తెచ్చుకున్నారు. అలనాటి ప్రధానోపాధ్యాయులు సంజీవరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఉపాధ్యాయుడు కూడా విద్యార్థిని సక్రమార్గంలో పెట్టే విషయంలో కఠినంగా వ్యవహరిస్తారని, ఆరోజు సక్రమంగా నడిచిన విద్యార్థి ఈరోజు తను



కోరుకున్న స్థానంలో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీపతి నరేందర్, వెంకటేశ్వర్లు, నరేష్, చంద్రకళ, వెంకట్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, విద్యార్థులు, అన్నపర్తి, శ్రీహరి, వీరసరపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వే నిర్వహించిన గ్రామపంచాయతీ కార్యదర్శి

గుండాల ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో గృహలక్ష్మి ఇంటి నిర్మాణం కోసం 300 మంది దరఖాస్తులు చేసుకోగా గుండాల గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ ఆదివారం ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హతలు కలిగి ఉండాలని, ఇల్లు నిర్మించుకునే ప్రదేశాన్ని రేషన్ కార్డులో పేరు, ఆధార్ కార్డులో పేరు, స్థానిక నివాసం ఉంటున్నారా, దివ్యాంగుల, వితంతుల, ఇతర ఏమన్నా కారణాలు ఉంటే చెప్పాలి అని నమోదు చేసుకుంటున్నారు. సర్వే నిర్వహించి ఇంటి వివరాలు నమోదు చేసుకున్నారు.

## కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే మహాధర్నాను జయప్రదం చేండి

గుండాల ప్రభాతవార్త:

మండల సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమం జయప్రదం జయప్రదం చేయడానికి తరలి రావాలని సీపీఎం పార్టీ గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు పిలుపునిచ్చారు. స్థానిక ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఈనెల 21 జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భూ పంపిణీ, ధరణి పోర్టల్, విద్యా, వైద్యం, విద్యుత్, బిక్కేరు వాగులో హైలెవల్ బ్రిడ్జి, చెక్ డ్యాముల నిర్వాణం, రహదారులు, పెండింగ్‌లో ఉన్న సాగునీటి కాలువల నిర్మాణం, భూ నిర్వాసితులకు పరిహారం వంటి సమస్యలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గుండాల మండలం, జిల్లాలో నెలకొన్న అనేక ప్రజా సమస్యలను పరిష్కరించాలని, ఈనెల 21న కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో ధర్నాలో అన్ని వర్గాల ్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ, ఎండి.ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సమ్మయ్య

మోత్కూరు, ప్రభాతవార్త :




మోత్కురు మున్సిపాలిటీ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్ల మెజారిటీతో ఓటమి పాలయిన పల్లపు సమ్మయ్య ఆదివారం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సమక్షంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలోని స్వగృహంలో సమ్మయ్య కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దామెదర్‌రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరి వెంట యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మందుల సురేష్, గుండు శ్రీను, అలకుంట్ల రాజు, పల్లపు మచ్చగిరి ఉన్నారు.

## కారుపల్లిలో నీటి క్యాన్‌ల పంపిణీ

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

మండలంలోని కారుపల్లి గ్రామంలో బీర్ల ఫౌండేషన్ ద్వారా వాటర్ క్యాన్‌లను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు ఇంచార్జ్ బీర్ల ఐలయ్య ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పద్మశాలి జాతీయ అధ్యక్షుడిని కలిసిన రగునాధపురం పద్మశాలి కులస్తులు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రఘునాథపురం ఆదివారం అఖిలభారత పద్మశాలి అన్న సత్రం యాదాద్రి పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టలో అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామిని రఘునాథపురం పద్మశాలి కులస్తులు, పెద్దలు కలిశారు. సెప్టెంబర్ 3వ తేదీన జరిగే పద్మశాలి శంఖారావం సమావేశం గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రఘునాథపురం సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్‌కుమార్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కత్తుల సుదర్శన్, అఖిల భారత పద్మశాలి నిత్య అన్న సత్రం యాదగిరిగుట్ట అధ్యక్షులు చెరిపెల్లి యాదగిరి, కార్యనిర్వాహక అధ్యక్షులు దీకొండ జోగయ్య, బీజేపీ సీనియర్ నాయకులు రచ్చ శ్రీనివాస్, కవి రచయిత చిక్క దేవదాస్, యాదాద్రి అన్న సత్రం కోశాధికారి పులగం చక్రపాణి, డాక్టర్ వంగర విష్ణు, గుర్రం చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి బియ్యం సాయం చేసిన శ్రీనివాస గౌడ్

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మడలం నెమిల గ్రామంలో ఇటీవల బూడిద మల్లమ్మ మరణించగా ఆ కుటుంబానికి 50 కిలోల బియ్యంను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల మమతా రమేష్, గ్రామశాఖ అధ్యక్షులు మయకోటి రాజు, ఉపాధ్యక్షులు గవ్వల అనిల్, పోచంగల అశోక్, పోచంగాల బాబు, వార్డ్ మెంబర్ పోచంగల నవనీత, జాంగిర్, నాగపురి బాబు, పరశురాములు పాల్గొన్నారు.

## మంథని మధూకర్ మృతికేసులో నిందితులను కఠినంగా శిక్షించాలి

మంథని - ప్రభాతవార్త



మంథని మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన మంథని మదూకర్ హత్యకేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిందని ఈ కేసులో నిందితులను ఇంతవరకు అరెస్టు చేయలేదని దీనిని కొంతమంది ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని దళితహక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి మారుపాక అనిల్ డిమాండ్ చేశారు. ఆదివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో మంథని మదూకర్ తల్లిదండ్రులతో కలసి ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖానాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద దళిత కుటుంబానికి చెందిన మంథని మదూకర్‌ను 2017లో హత్యచేయగా కొంతమంది దీనిని ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని ఆయన అన్నారు. మంథని మదూకర్ హత్యకేసులో సంబంధం ఉన్న ఎంతటివారైనను వెంటనే పోలీసులు అరెస్టు చేసి వారిపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ హత్యకేసులో హైకోర్టు ఈనెల 31లోపు రీకౌంట్ దాఖాలు చేయాలని జిల్లా అధికారులను ఆదేశించినప్పటికి జిల్లా అధికారులు ఈ కేసులో విషయంలో ఏలాంటి చర్యలు తీసుకోవటం లేదని ఆయన అన్నారు. మధూకర్ ఆత్మహత్య చేసుకున్నాడని కొంతమంది కేసును తప్పుద్రోవ పట్టిస్తున్నారని ఆత్మహత్య చేసుకుంటే ఒంటిపైన గాయాలు ఎందుకు ఉన్నాయని ఆయన ప్రశ్నించాడు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి నిజంగా దళితులపైన ప్రేమ ఉంటే మంథని మదూకర్ హత్యకేసులో నిందితులను గర్తించి కఠినంగా శిక్షించి ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మంథని మధూకర్ తల్లిదండ్రులు మంథని లచ్చమ్మ, ఎల్లయ్య, దళితహక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్లపల్లి ల క్ష్మన్‌కుమార్, జిల్లా కార్యదర్శి కందుకూరి రాజరత ్నం, సిపిఐ నాయకుడు కొవూరిరాజలింగు తదితరులు పాల్గొన్నారు.

## పులిచర్లను మండల కేంద్రంగా ప్రకటించాలి

పెద్దవూర, ఆగస్టు 20 ప్రభాతవార్త:

పులిచర్ల గ్రామపంచాయతీని మండలంగా ఏర్పాటు చేయాలని చుట్టు పక్కల గ్రామపంచాయతీ నుండి దీక్షలో పాలొ ్గనడం జరిగింది. మండల సాధన సమితి సభ్యులు గార్లపాటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పులిచర్ల గ్రామపంచాయతీకి ఉన్న పది, పన్నెండు గ్రామసర్పంచ్‌లు మండలం కావాలని కోరుకుంటూ అదేవిధంగా పులిచర్లలో బీసీహాస్టల్, ఎస్‌బిఐబ్యాంకు, జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల 10వ తరగతి వరకు నాలుగు కూడలిరోడు ్డగా ఉన్నాయి. అన్ని వసతులు మండలానికి సరిపోయే అన్ని వసతులు మండలానికి సరిపోయే అన్ని వసతులు వివిధ మండలాలలకు బిల్డింగ్ కట్టడానికి సరిపోయేంత వసతులు అందుబాటులో ఉన్నాయి. ఇలాంటి గ్రామపంచాయతీని మండలంగా ఏర్పాటు చేస్తే చుట్టూ 3వేలుగా జనాభా ఉన్న పులిచర్లకు అనుసంధానంగా సాగే వివిధ రకాల వ్యాపారాలు సాగుతూ ఉంటాయి. ఈ కార్యక్రమంలో గడ్డంపల్లి శ్రీధర్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, ఉపసర్పంచ్ చిరంజీవి, నాగయ్య, చెన్నారెడ్డి, దేవసాని జగాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

**భువనగిరి, ప్రభాతవార్త :**

మాజీ ప్రధాని భారత రత్న దివంగత రాజీవ్‌గాంధీ జయంతి కార్యక్రమాన్ని యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి రాజీవ్ చేసిన సేవలను కొనియాడారు. భువనగిరి పట్టణంలో ఆ పార్టీ శ్రేణులు వివిధ ప్రాంతాలలో వేరువేరుగా రాజీవ్ జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక ఏరియా ఆసుపత్రిలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పండ్లు, బ్రేడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి హాజరై రాజీవ్‌గాంధీ సేవలను గుర్తు చేశారు. భారతదేశం టెక్నాలజీలో ఐటీ రంగంలో ప్రపంచంలో పోటీ పడుతుందంటే అది రాజీవ్‌గాంధీ కృషివల్లనేనని, 21 సంవత్సరాలు నుండి 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్‌గాందీనే అని వారు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, పీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్, నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దొనకొండ రాములు, నక్కల ఆదినారాయణ, సేవాదళ్ జిల్లా చైర్మన్ పిట్టల బాలరాజు, మాజీ కౌన్సిలర్ తాడూరి నరసింహా, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎం.డీ.తాహెర్, జిల్లా కార్యదర్శి ఎండీ. మజహార్, ఎజాస్ ఆబేద్ అలీ, ఎం.డీ.నజీర్, పార్వతి, మల్లేష్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్, ఎండీ. అవేష్ నాయని వెంకటయ్య, పసుపులేటి సంతోష్, కొత్త మల్లేష్, పిట్టల వెంకటేష్, ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ జన్మదినం సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు కచేసిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి పాల్గొని రాజీవ్‌గాందీ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడుతూ .. రాజీవ్‌గాంధీ ఈ దేశంలో



ప్రస్తుతం ఉన్న తరుణంలో ఎంత పెద్ద ఎత్తున టెక్నాలజీ వ్యవస్థ ఏర్పాటు జరగడానికి ముఖ్య కారకుడని రాజీవ్‌గాంధీ అని ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు భారతదేశానికి తీసుకువచ్చి బెంగళూరు ఫూణే బొంబాయి రాష్ట్రాలలో ఐటీ వ్యవస్థను నిర్మాణం చేసిన ఘనత రాజీవ్‌గాంధీకి దక్కుతుందని కొనియాడారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఈ దేశం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ వాళ్ళ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఈ దేశ అబివృద్ధి కోసం కృషి చేసి చివరకు వాళ్ళ ప్రాణాలు సైతం కూడా ఈ దేశం కోసం వదిలేయడం జరిగిందని అన్నారు. అలాంటి మహానాయకులను ఈ దేశ ప్రజలు ఏనాటికి మరువకుండా రానున్న ఎన్నికలలో రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిగా చేసేంతవరకు ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త నిరంతరం శ్రమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పడిగెల రేణుక, ప్రదీప్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దుర్గాయి హరిప్రసాద్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ మదర్‌పాషా, బబ్బు నాయకులు దేవరకొండ నరసింహాచారి, బెండే లాల్‌రాజ్, యువజన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఉపాధ్యక్షులు కొల్లూరి రాజు, తాహెర్ మచ్చ నరసింహా, నజీర్, పుట్ట గిరీష్, బట్టు మహేందర్, బర్రె శ్రవణ్, గుర్రం శ్రీనివాస్, కోళ్ళ కృష్ణ,కాలియా నాగరాజు, జిట్ట మల్లారెడ్డి, గ్యాస్ చిన్న హరిరాజు, భరత్‌గౌడ్, మహంకాళి సురేష్, తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రామలింగంపల్లి గ్రామం నుండి సుమారు 300 మంది ఇతర పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ వస్తేనే అభివృద్ధి జరుగుతుందని, బీర్ల ఐలయ్య చేస్తున్న సేవా కార్యక్రమాలు చూసి, వాటికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరినట్లు వారు తెలిపారు. ఇటు తెలంగాణ రాష్ట్రంలో అటు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గ్రామాలన్ని అభివృద్ధి చెందుతాయని వారు తెలిపారు.

## రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి

**మోటకొండూరు ప్రభాతవార్త:**

నేడు భారతదేశం డిజిటల్ రంగంలో ముందుకు దూసుకు పోతుందంటే అందుకు కారణం భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని, కమ్యూనికేషన్ రంగాన్ని దేశానికి పరిచయం చేసి అభివృద్ధి చేయడమే రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివని మాజీ జెడ్పిటిసి ఫ్లోలీడర్ కొంత మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎల్లంల సంజీవరెడ్డి ఆదేశాల మేరకు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకల సందర్భంగా వంగపల్లి మహేందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం వాణిజ్య వ్యాపార రంగాలను అభివృద్ధి



చేసి ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. ఆయన దేశానికి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం, రేగు శ్రీనివాస్, తండా పాండురంగం, రేగు చంద్రశేఖర్, వంగల చంద్రమౌళి, కాంబోజు నాగరాజు, బుగ్గ శ్రీనివాస్, బుగ్గ మహేష్, వంగల మల్లేష్, సిద్ధులు, ఉదయ్ కిరణ్, రేగు నాగరాజు, వంగల శేఖర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రీషుని సేవలో ప్రముఖులు

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని ఆదివారం పలువురు ప్రముఖులు విరివిగా దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు అర్చకస్వాములు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. దర్శించుకున్న వారిలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, గండ్ర జ్యోతి జిల్లా పరిషత్ చైర్మన్ వరంగల్ దంపతులు, ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపాల్ సెక్రటరి టూరిజం మరియు కల్చర్ డిపార్టుమెంట్



వాణి మోహన్ ఐఏఎస్, హై కోర్టు న్యాయమూర్తి కే.లక్ష్మ ణ్‌లు దర్శించుకున్నారు. ముందుగా వీరు శ్రీస్వామి వారం అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. అధికారులు శ్రీస్వామి వారి ప్రసాదాన్ని వితరణ గావించారు.

## రాజాపేటలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండల కేంద్రంలో ఇందిరా గాంధీ విగ్రహం ప్రాంగణం వద్ద భారతరత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రాజాపేట మండల అధ్యక్షుడు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్రోళ్ల బాబు, టౌన్ ఇంచార్జ్ ఐరేని నవీన్‌కుమార్, నాయకులు అంకతి రమేష్, బొమ్మగాని నరసింహులు, టౌన్ మహిళా అధ్యక్షురాలు పోలోజు విజయక్ష్మి, చంద్రమౌళి, పెద్దోళ్ల మల్లయ్య, శ్రీరాముల ప్రశాంత్, చెరుకు కర్ణాకర్, పింటికూరి మహేష్, శివ నాయక్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సంద్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నినాదాలతో ప్రతిజ్ఞ చేశారు.

## రాజాపేటలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**రాజాపేట ప్రభాతవార్త:**

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఆదివారం రాజాపేట మండల ఫోటోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రెస్ ఫోటోగ్రాఫర్ బిర్రు శ్రీనివాసులును పలువురు ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చేనేత శాలువాతో సత్కరించారు. మిఠాయి పంపిణీ చేశారు. రాజాపేట మండలం జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్, ప్రధాన కార్యదర్శి గొట్టిపాముల నర్సింలు, రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, పట్టణ శాఖ ఇన్చార్జి ఐరేని నవీన్‌కుమార్, అంకతి బిక్షం, అంకతి రమేష్, టౌన్ మహిళా అధ్యక్షురాలు పోలోజు విజయలక్ష్మి, చంద్రమౌళి, కరుణాకర్, మహేష్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## లబ్ధిదారులకు ఇంటి స్థలాల పంపిణీ

**మోటకొండూరు ప్రభాతవార్త:**



మండల పరిధిలోని చామాపూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో ఆదివారం గంగాపురం జయశీల, కుందారపు శైలజ లబ్ధిదారులకు ఇండ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డిఓ అమరేందర్, ఆర్ఐ సునీల్‌కుమార్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్య

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**

మండలంలోని పొరటికల్‌కు చెందిన బత్తెపు మహేష్ (24) ఆదివారం ఆత్మహత్యకు పాల్పడ్డాడారు. ఆత్మహత్యకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియరాలేదు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డీ.నాగరాజు తెలిపారు.

## జర్నలిస్ట్ రాగి సహదేవ్‌కు గౌరవ డాక్టరేట్

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టకు చెందిన సీనియర్ జర్నలిస్టు రాగి సహదేవ్‌ను డాక్టర్ ఆఫ్ లిటరేచర్ అవార్డు వరించింది. చెన్నైలో జీవ థియోలాజికల్ ఓపెన్ యూనివర్సిటీ వారు తమ 14వ స్నాతకోత్సవంలో గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. ఎంపవర్ మైండ్స్ ఎడ్యుకేషన్ సొల్యూషన్స్ (ఎల్ఎల్‌పీ) ఫౌండర్ చైర్ విమెన్ డాక్టర్ లతామూర్తి, ఉభయ తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు సేవలందిస్తున్న అపిటికో లిమిటెడ్ బిజినెస్ ఆఫీసర్, రూపేష్ గ్రూప్ ఆఫ్ కంపెనీ చైర్మన్, ఎండీ డాక్టర్ కండ్ల గుంటి బాబు తదితరులు స్నాతకోత్సవ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. 1981లో డెక్కన్ క్రానికల్, ఆంధ్రభూమి, ఉదయం దినపత్రికలలో పత్రికా రచన (జర్నలిజం) ప్రారంభించిన రాగి సహదేవ్ అంచెలంచెలుగా ఎదిగారు. రాజధాని హైద్రాబాద్‌లో ఉషోదయం, కృష్ణాపత్రిక, నేటి మనదేశం, స్కైలైన్, ప్రజాపోరాటం తదితర ఆంగ్ల, తెలుగు దినపత్రికలు,పలు వార్త సంస్థలలో స్టాఫ్ రిపోర్టర్, ఛీఫ్ రిపోర్టర్, ఛీఫ్ సబ్ ఎడిటర్, రెసిడెంట్ ఎడిటర్‌గా నాలుగు దశాబ్దాలకు పైగా పత్రికా రచనలో నిమగ్నమైన రాగి సహదేవ్ తన వృద్యాప్యంలోనూ యాదగిరిగుట్ట ఆంధ్రప్రభ గ్రామీణ విలేకరిగా ప్రస్తుతం పనిచేస్తున్నారు. గతంలో విశాఖలో యాదాద్రి పత్రికారత్న అవార్డును ఆయన అందుకున్నారు.

# ప్రగతి నివేదన సభకు బయల్దేరిన బిఆర్ఎస్ శ్రేణులు

*జాజిరెడ్డిగూడెం 20 ప్రభాతవార్త*

సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే ప్రగతి నివేదన సభకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి భారీ సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు ఆదివారం బయలుదేరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గుండగాని సోమేష్‌గౌడ్, జిల్లా నాయకులు ఉపేందర్, పిఏసిఎస్ చైర్మెన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, దేవాలయ చైర్మెన్ విద్యాసాగర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు సునిత రామలింగయ్య, ఉషారాణి నాగరాజు, వెంకటమ్మ, నరేష్, శ్రీనివాస్, ప్రభాకర్, లింగయ్య, పెద్దులు, భిక్షం, రేణుక, గోవర్ధన్, సైదులు, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

జాజిరెడ్డిగూడెంలో : సూర్యాపేటలో నిర్వహించే సిఎం కెసిఆర్ సభకు బిఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్ ఆధ్వర్యంలో జాజిరెడ్డిగూడెం



నుండి భారీ సంఖ్యలో బిఆర్ఎస్ నాయకులు, కాక్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉషారాణి నాగరాజు, గ్రామశాఖ అధ్యక్షుడు హరిప్రసాద్, నాయకులు మల్లయ్య, సురేష్, సోమిరెడ్డి, కె.మల్లయ్య, నాగరాజు, యాదయ్య, శ్రీకాంత్, నర్సయ్య, కృష్ణ, యాదగిరి, వెంకన్న, లింగమల్లు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు

*తిరుమలగిరి 20 ప్రభాతవార్త*

సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే ప్రగతి నివేదన సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పాల్గొని వివిధ కార్యాలయాలు మెడికల్ కాలేజీ, కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కార్యాలయాలు ప్రారంభించడానికి వస్తున్న తరుణంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కాంగ్రెస్ నాయకులను ముందుస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, పట్టణ



అధ్యక్షుడు పేరాల వీరేష్, జమ్మిలాల్, కందుకూరి అంబేద్కర్, అమరేందర్‌రెడ్డి, ఉపేందర్, విశ్వేశ్వర్, మల్లయ్య తదితరులు ఉన్నారు.

## సూర్యాపేటకు తరలివెళ్లిన బిఆర్ఎస్ నాయకులు

*తిరుమలగిరి 20 ప్రభాతవార్త*

సూర్యాపేటలో జరిగే ప్రగతి నివేదన సభకు తిరుమలగిరి మార్కెట్ చైర్మెన్‌తో సహా పలువురు బిఆర్ఎస్ నాయకులు బయల్దేరి వెళ్లారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సిఎం కెసిఆర్ ప్రారంభించి అనంతరం ప్రగతి నివేదన సభలో పాల్గొన్నారు. సభకు తరలివెళ్లిన వారిలో మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి



సతీష్‌కమార్, కందుకూరి లక్ష్మయ్య, బత్తుల శ్రీను, బర్ల వెంకన్న, నర్సయ్య, యాదగిరి, రోషయ్య, బిఆర్ఎస్ నాయకులు తదితరులు వెళ్లారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

*ఆలేరు, ఆగస్టు 20, ప్రభాతవార్త:*



భారతరత్న భారతదేశ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు పురస్కరించుకొని ఆదివారం స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవనంలో ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పోరల సతీష్ ఆద్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఎస్‌సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నీలం వెంకటస్వామి, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి అంగడి ఆంజనేయులు, యూత్ కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ జనరల్ సెక్రటరీ కర్రె అజయ్, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అద్యక్షులు ఉట్కూరి సురేస్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు పర్రె రమేష్, పటేల్ గూడెం గ్రామశాఖ అద్యక్షులు బండ్రు జహంగీర్, శివాలాల్ తండా గ్రామశాఖ అద్యక్షులు నరేష్ నాయక్, బరిగే శ్రీనివాస్, గుండె నాగరాజు, ఎండీ మగ్బుల్, యూత్ కాంగ్రెస్ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాసుల బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాను బాగా వాడుకోవాలి

*ఎమ్మెల్యే చంద్రు లమని*

ఆలేరు, ఆగస్టు 20, ప్రభాతవార్త: బీజేపీ కార్యక్రమాలు నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను మంచి పనుల ప్రచారానికి సోషల్ మీడియా వీరివీరిగా ఉపయోగించుకోవాలని కర్ణాటక ఎమ్మెల్యే డాక్టర్ చంద్రు లమాని కోరారు. ఆదివారం పట్టణ కేంద్రంలో స్థానిక ఏఎన్నార్ గార్డెన్‌లో ఎమ్మెల్యే ప్రవస్ యోజన కార్యక్రమంకు బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ అధ్యక్షులు ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశంకు హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో సోషల్ మీడియా కన్వీనర్లు, బూత్ స్థాయి నాయకులు బీజేపీ పార్టీకి బలోపేతం కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుదగాని హరిశంకర్‌గౌడ్, పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్, దాసరి మల్లేశం, బీజేపీ రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవుల నరేందర్, జిల్లా ఉపాధ్యక్షులు ఉట్కూరి అశోక్‌గౌడ్, యం. సుభాష్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి పిసరి తిరుమల్‌రెడ్డి, ఆలేరు పట్టణ అద్యక్షులు బడుగు జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి నివేదన సభకు తరలివెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు

*నూతనకల్ 20 ప్రభాతవార్త*



సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన ప్రగతి నివేదన సభకు ఆదివారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల నుండి బిఆర్ఎస్ నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. సభకు తరలివెళ్లిన వారిలో ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జడ్పిటిసి కందాల దామోదర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ కనకటి వెంకన్న, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్‌గౌడ్, వైస్ ఎంపిపి జక్కి పరమేష్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బిక్కి బుచ్చయ్య గౌడ్, వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామశాఖ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్తలేకే ఇండ్ల స్థలాల పట్టాలు

*ఆలేరు, ఆగస్టు 20, ప్రభాతవార్త:*



ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డు బహదూర్‌పేటలో 71, 75 సర్వే నెంబర్లలో 2.04 ఎకరాల ప్రభుత్వ భూమిలో 140 మంది దరఖాస్తులు చేసుకున్నారు. 77 మందిని ఎంపిక చేయగా 44 మంది లబ్దిదారులకు ఆదివారం స్తానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రబుత్వ విప్ గొంగిడి మహేందర్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే ఇండ్ల నివాస స్థలాల పట్టాలు అందజేశారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వట్టిపల్లి సిద్దిరాజు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు సర్వేలు చేయకుండా బీఆర్ఎస్ కే అందజేశారని పేర్కొన్నారు. ఒకే కుటుంబానికి ఇద్దరికి పట్టాలు ఇవ్వడం ఏంటి అని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో సంక్షేమ పథకాలన్ని పార్టీ వర్గాలకే చెందుతున్నాయని సామాన్యులకి పేదవారికి అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# తుంగతుర్తి వార్త



## అక్రమ అరెస్టులు చేయడం అప్రజాస్వామికం

*జాజిరెడ్డిగూడెం 20 ప్రభాతవార్త*



అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం అప్రజా స్వామికమని పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్ కుమార్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ విద్యారంగ సమస్యలు పరిష్కరించలేదని పర్యటన దృష్ట్యా ముందస్తు అరెస్టు చేయడం హేయమైన చర్య అని అన్నారు. విద్యారంగాన్ని విస్మరిస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర డిగ్రీ ఎయిడెడ్ కళాశాలను ప్రభుత్వం డిగ్రీ కళాశాలగా ప్రకటించి ప్రతి మండల కేంద్రానికి ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల నియోజకవర్గానికి డిగ్రీ కళాశాల,సూర్యాపేట జిల్లాకు ఒక మహిళ యూనివర్సిటిని, వ్యవసాయ కళాశాల పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న సూర్యాపేట జిల్లా డిఈఓ అశోక్‌ను సస్పెండ్ చేయాలన్నారు. శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని కోరారు.

## ఘనంగా మహా సౌరయాగం

*జాజిరెడ్డిగూడెం 20 ప్రభాతవార్త*



మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలోని అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ స్వామి క్షేత్రంలో ఆదివారం మహా సౌరయాగం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున స్వామి వారికి అభిషేకం అలంకరణ నిర్వహించారు. అనంతరం మహా సౌరయాగం నిర్వహించారు. అధిక సంఖక్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకులు కాకులారపు జనార్ధన్‌రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

*తిరుమలగిరి 20 ప్రభాతవార్త*



మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 79వ జయంతిని తిరుమలగిరి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలామాల వేసి నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ యువతకు ఆదర్శప్రాయుడని భారతదేశంలో ఐటి రంగానికి పునాదులు వేసి సరికొత్త భవిష్యత్తుకు నాంది పలికిన మహా నేత అని కొనియాడారు. ప్రతి ఒక్కరు ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పేరాల వీరేష్, కార్యనిర్వహణ అధ్యక్షులు జమ్మిలాల్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, జిల్లా కార్యదర్శి అమరేందర్‌రెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మెన్ హాఫీజ్, కౌన్సిలర్ భాస్కర్, పిఏసిఎస్ డైరెక్టర్ రంజి, కాంగ్రెస్ నాయకులు రామోజీ, మల్లయ్య, కె.మల్లయ్య, రాములు, లింగయ్య, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# భోజనం తినలేకపోతున్నామని విద్యార్థుల ఆందోళన, నిరసనలు



మేళ్ళచెరువు ఆగస్ట్ 20 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్ళచెరువు సమీపాన గల ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్‌లో భోజనం మంచిగా లేదని, నీళ్లచారు పోస్తున్నారని, మెను ప్రకారం పెట్టడం లేదని, తినలేకపోతున్నామని వర్షంలో కిటికీల నుంచి నీరు గదుల్లోకి వస్తుందని, ఫ్యాన్లు లేవని, అనేక అసౌకర్యాలతో, దోమలతో ఇబ్బందులు పడుతున్నామని, విద్యార్థులంతా ఆందోళనలు, నిరసనలు వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా అధికారులు జోక్యం చేసుకొని మెనూ ప్రకారం అన్నం మంచిగా పెట్టే ఏర్పాటు చేయాలని, వర్షపునీరు రాకుండా చూడాలని, ఫ్యాన్ల సౌకర్యం కల్పించాలని, విద్యార్థుల ఆరోగ్యాలు కాపాడాలని విద్యార్థులంతా ముక్తకంఠంతో డిమాండ్ చేశారు.

## కెసిఆర్ బహిరంగ సభకు తరలి వెళ్లిన నేతలు

నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 20 ప్రభాతవార్త

సూర్యాపేటలో ఆదివారం జరిగిన ముఖ్యమంత్రి కెసిఆర్ భారీ బహిరంగసభకు నేరేడుచర్ల నుండి బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. నేరేడుచర్ల పట్టణం, మండలంలోని అన్నిగ్రామాల నుండి సూర్యపేటలో జరిగిన ముఖ్యమంత్రి కెసిఆర్ పాల్గొనే ప్రగతి నివేదన బహిరంగ సభకు వివిధ వాహనాల నుండి భారీగా తరలి వెళ్లారు. సూర్యపేటకు వెళ్లిన వారిలో నేరేడుచర్ల పట్టణ, మండల అధ్యక్షులు చలాశ్రీలతారెడ్డి, అరిబండి సురేష్‌బాబు, మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, ఎంపిపి లకుమ్ల జ్యోతిభిక్షం, జడ్పిటిసి రాపోలు నర్సయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షులు తాళూరి లక్ష్మీనారాయణ, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మార్కెట్ కమిటి



చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మండల రైతు సమన్వయసమితి కన్వీనర్ కొణతం సత్యనారాయణరెడ్డి, గ్రంధాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయ, మండల, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎల్లబోయిన లింగయ్య, చిత్తలూరు పెదసైదులు, సహకారసంఘం చైర్మన్లు శాఖమూరి శ్రీకాంత్, అనంత శ్రీనివాస్‌గౌడ్, మునిసిపల్ కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సహకార సంఘం డైరెక్టర్లు, మార్కెట్ కమిటి డైరెక్టర్లు,వార్డు మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు.

## 22న నిర్వహించే ఆలేరు నియోజకవర్గ స్థాయి సదస్సును జయప్రదం చేయండి

**-ఆలేరు నియోజకవర్గ సదస్సు యొక్క కరపత్రం విడుదల**

రాజాపేట ప్రభాతవార్త:

దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి) యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 22న ఆలేరు పట్టణంలోని వైఎస్ఎన్ గార్డెన్‌లో ఆలేరు నియోజకవర్గస్థాయి సదస్సు సందర్భంగా రాజాపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాజాపేట మండలం రఘునాథపురం, కాల్వపల్లి, బసంతపురం గ్రామంలలో కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా గ్రామాలలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న దివ్యాంగుల సమస్యల పరిష్కారం కొరకు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నిరంతరం కృషి చేస్తుందని, అందులో భాగంగానే నియోజకవర్గ సదస్సు నిర్వహిస్తున్నామని వారు అన్నారు. ఈ సదస్సులో దివ్యాంగుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తామని, సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడం కొరకు ఈ నియోజకవర్గ స్థాయి సదస్సు ఉపయోగపడుతుందని వారు అన్నారు. ఈ సదస్సుకు నియోజకవర్గంలోని దివ్యాంగులు వందల సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయవలసిందిగా వారు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్ కొత్త లలిత, ఎన్‌పిఆర్‌డి జిల్లా నాయకులు ఐరేని నవీన్‌కుమార్, మండల నాయకులు ఎలగందుల శ్రీను, ఉట్కూరి శ్రీనివాస్‌రెడ్డి, పోటీ కోణం సంతోషం, ఎస్.ప్రశాంత్, శ్రీరాముల బాలమణి, నర్సింగం, గాలయ్య, రాచకొండ స్వప్న, పిల్లలమర్రి ఆంజనేయులు, దొబ్బాల గణేష్, వడ్లకొండ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ జయంతి పురస్కరించుకుని కాంగ్రెస్ ఘన నివాళులు

మోత్కూరు, ప్రభాతవార్త :


ఆదివారం మోత్కూరులో మాజీ ప్రధాన మంత్రి భారతరత్న రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ దేశంలో మొట్టమొదట టెక్నాలజీని ప్రవేశపెట్టిన ఘనత రాజీవ్‌గాంధీదేనని అన్నారు. ఈ స్థాయిలో కంప్యూటరైసేషన్ ఇంకా ఈరోజు ఈ స్థాయిలో మొబైల్ టెక్నాలజీ ఉపయోగిస్తున్నారంటే దానికి రాజీవ్ గాంధీ వేసిన పునాదే కారణమని, అదేవిధంగా ఈ దేశ భవిష్యత్తులో అందరికి భాగస్వామ్యం



ఉండాలని ఓటింగ్ హక్కుని 18 ఏండ్లకు తగ్గించిన ఘనత కూడా రాజీవ్ గాంధీకే దక్కుతుందని, యువతను అన్ని రంగాల్లో కూడా ముందుకు తీసుకెళ్లాలన్న ఉద్దేశంతో తో ఓటు హక్కు కల్పించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మందుల సురేష్, గుండు శ్రీను, వల్లపు సమ్మయ్య, ఆలకుంట్ల రాజు, శ్రీరామ్, మచ్చగిరి పాల్గొన్నారు..

## ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



మాజీ ప్రధాని దివంగత రాజీవ్‌గాంధీ జయంతి కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆలేరు ఇంచార్జ్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ క్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, కాంగ్రెస్ అధ్యక్షులు యాసా లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బీ.పద్మపాపాయ్య, నాయకులు ఎం.సిద్దులుగౌడ్, కే.హనుమంత్‌గౌడ్, బత్తిని ఉప్పలయ్య, సర్పంచ్ జెన్నాయికోడె నగేష్, పీఏసీఎస్ అధ్యక్షులు జిల్లాల శేఖర్‌రెడ్డి, నాయకులు కందడి అనంతరెడ్డి, డీగోజు నర్సింహచారి, పరకాల అంజయ్య, పైళ్ల దామోదర్‌రెడ్డి, మల్లేశం, ఎద్దు వెంకన్న, రంగా స్వామి, తదితరులు ఉన్నారు.

## ఈజీహెచ్ఎస్ 108లో ఉద్యోగ అవకాశాలు

మోత్కూరు ప్రభాతవార్త:

108 మోత్కూరు నూతన వాహనంపై అత్యవసర సేవలందించడానికి ఈఎంటీ(ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషియన్) పోస్టులకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు యాదాద్రి భువనగిరి జిల్లా మేనేజర్ మండల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈఎంటీ ఉద్యోగానికై సైన్స్ (గ్రూపుల్లో డిగ్రీ(డిప్లొమా ఇన్ ఈఎంటీ, బీఎస్సీ బైపిసి), ఎస్ఎస్‌సీ పూర్తి చేసి ఎంఎం చేశారు. ఎస్ఎస్‌సి పూర్తి చేసి ల్యాబ్ టెక్నిషియన్ చేసిన 30 సంవత్సరాలలోపు ఉన్నవారు అర్హులని, ఎంపికైన వారికి ట్రైనింగ్(శిక్షణ కాలం) 45 రోజులు ఉంటుందన్నారు. ఈనెల 22 మంగళవారం భువనగిరి జిల్లా ఆసుపత్రి 108 కార్యాలయం నందు ఉదయం 10 గంటలకు సంప్రదించగలరని, అర్హులైన అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో పాటు ఒక సెట్ జిరాక్స్‌తో రాగలరని, వివారలకు 9985226582,8008935522 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.




## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చేతి సంచులు పంపిణీ

నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 20 ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణలో భాగంగా నేరేడుచర్ల మున్సిపాల్టీకేంద్రంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం చేతి సంచులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ ఎడవెల్లి సత్యనారాయణరెడ్డి, క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ ప్లాస్టిక్ సంచులను నిషేధించాలని, ఆరోగ్యంపై ప్రజలు శ్రద్ధ వహించాలని, మానవాళి మనుగడకు, పర్యావరణాన్ని కాపాడుకోవడానికి చేతి సంచులను ఉపయోగించాలని కోరారు. ప్లాస్టిక్ సంచులను ఉపయోగించకుండా చేతిసంచులను వాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ కార్యదర్శిజిలకర రామస్వామి, లయన్ ఎంజెఎఫ్ కట్ట శ్రీనివాసరెడ్డి, లయన్స్‌క్లబ్ సభ్యులు చిత్రం విశ్వనాధం తదితరులు పాల్గొన్నారు.

## శేఖర్ కుటుంబానికి ప్రకటించిన సహాయాన్ని అందించాలి

నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 20 ప్రభాతవార్త

ఇటీవల నేరేడుచర్లలో విద్యుత్‌షాక్‌తో మృతి చెందిన వంగోజు శేఖర్‌బాబు కుటుంబానికి ప్రకటించిన సహాయాన్ని అందించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ స ందర్భంగా సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా నియోజకవర్గ కన్వీనర్ వాస పల్లయ్య మాట్లాడుతూ విద్యుత్ షాక్‌కు గురై మరణించిన వంగోజు శేఖర్‌బాబు కుటుంబానికి తక్షణమే నేరేడుచర్ల మున్సిపాల్టీ హుజూర్‌నగర్ కార్మిక విభాగానికిచెందిన పచ్చిపాల ఉపేందర్ ఇచ్చిన హామీ మేరకు ఆర్థిక సహాయం, బిసి బంధు, ఇనూస్రెన్స్ రూ.5లక్షలు, శాంతినగర్‌లో ఇస్తానన్న ఆటోనగర్‌కు చెందిన షాప్, మున్సిపాల్టీ తరపున రూ.2లక్షలు వెంటనే ఆ కుటుంబానికి అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో నిరుపేదల గుడిసెల కమిటి వాస కరుణాకర్, సయ్యద్ హుస్సేన్, మాలాంబి, మల్లేశ్వరి, మరియమ్మ, దుర్గమ్మ, పావని, సైదాబి, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 20 ప్రభాతవార్త


స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని ఆదివారం నేరేడుచర్లలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చినవెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ చిన్న వయసులోనే ప్రధాన మంత్రి పదవి చేపట్టి భారతదేశాన్ని ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చే విధంగా ఇంటర్‌నెట్‌ను భారతదేశానికి పరిచయం చేసి యువతను, దేశాన్ని ముందుకు తీసుకొచ్చిన ఘనత రాజీవ్‌గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్లు సురేష్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, నాయకులు వెంకటరెడ్డి, పాండునాయక్, ఇనపాల పిచ్చిరెడ్డి, జంగిలి వెంకటేశ్వర్లు, ఖాదర్‌ఖాన్, మచ్చ శ్రీను, గజ్జల కోటేశ్వరరావు, సైదా నాయక్, బారీ సోమయ్య, కొప్పుల శ్రీను, జానీ, శ్రీరాములు, మచ్చ వెంకన్న, మట్టయ్య, సతీష్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సూర్యపేటలో బిసి సంక్షేమ సంఘం సమావేశం

నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 20 ప్రభాతవార్త

ఈనెల 21న సోమవారం ఉదయం 10గంటలకు సూర్యపేటలోని డాక్టర్ రామామూర్తి క్లినిక్ హాస్పటల్ పైభాగంలోబిసి సంక్షేమ సంఘం జిల్లా కమిటి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా కన్వీనర్ ధూళిపాల ధనుంజయ నాయుడు ఆదివారం తెలిపారు. ఈ సమావేశానికి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ, జిల్లా ఇంఛార్జ్ మోదేపల్లి కృష్ణమాచార్యులు హాజరవుతారని, ఈ సమావేశానికి సంక్షేమ సంఘం బాధ్యులు, యువజన విద్యార్థి మహిళ విభాగం బాధ్యులందరు హాజరు కావాలని ఆయన కోరారు.

# నేతన్నలు బతుకులు మారాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి





*మర్రిగూడ, ఆగస్టు 20 ప్రభాతవార్త*

నేతన్నలు బతుకులు మారాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని, రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలని మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చల్లమల కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా గట్టుప ్పల్ మండలంలోని వెల్మకన్నె, గట్టుప్పల్, శేరిగూడ, నామాపురం, అంతంపేట, తేరట్పల్లి గ్రామాల్లో ఆయన పర్యటించారు. అనంతరం గట్టుప్పల్ మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గట్టుప్పల్ను మండల కేంద్రంగా పేరు పెట్టారే తప్ప ప్రభుత్వ కార్యాలయాలను నెలకొల్పడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ మండలాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చేసా ్తమన్న నేటి పాలకుల వాగ్దానాలు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో చౌకధరల దుకాణాల నుండి 9 రకాల వస్తువులను పేదల కోసం అందజేయగా నేడు బిఆర్ఎస్ ప్రభుత్వం బియ్యం ఒక్కటే పంపిణీ చేస్తూ ప్రజలకు తీరని అన్యాయం చేస్తుందని విమర్శించారు. కాం గ్రెస్ పార్టీ తరపున గెలిచి మునుగోడు ఉప ఎన్నికల్లో అమ్ముడు పోయిన నాయకులకు బుద్ధి చెప్పాలని ఆయన సూచించారు. ప్రజలకు హానికరమైన ఫార్మా కంపెనీలను నెలకొల్పి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నాటకమాడుతున్నాయని ఆయన దుయ్యబట్టారు. ఎన్నికల్లో ఓట్లు దండుకోవడానికి పలు రకాల పథకాలను హడావిడిగా రాష్ట్ర ప్రభుత్వాం విడుదల చేయడం విడ్డూరంగా ఉందన్నారు. పేదల ఇళ్ల నిర్మాణం కోసం గృహలక్ష్మి పథకం ధరఖాస్తులకు మూడు రోజులు మాత్రమే గడువు కేటాయించి మద్యం దుకాణాల టెండర్లకు 15 రోజుల గడువు ఇవ్వడం పట్ల ప్రభుత్వానికి ప్రజలపై ఉన్న చిత్తశుద్ధి స్పష్టమవుతుందన్నారు. అనంతరం స్వర్గీయ రాజీవ్‌గాంధీ 79వ జయంతిని పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. పార్టీ నాయకులు ఆయనను శాలువాలతో సన్మానించి గజమాలతో సత్కరించారు. మోదుగు నాగిరెడ్డి ఆధ్వర్యంలో పలువురు కార్యకర్తలు బిజెపి నుండి కాంగ్రెస్‌లో చేరగా కృష్ణారెడ్డి వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చేరిపల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు కంచుకట్ల దర్శన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, యాదయ్య, నామిని బుచ్చయ్య, శంకర్, భరత్, వెంకటేష్, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజీవ్‌గాంధీ చేసిన సేవలు మరువలేనివి

### ...పాల్వాయి స్రవంతి

*చండూరురూరల్,20,ప్రభాతవార్త:*

మాజి ప్రధాని రాజీవ్‌గాంధీ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్ పాల్వాయి స్రవంతి అన్నారు. చండూరు మండల పరిధిలోని ఇడుకుడ గ్రామంలో ఆదివారం రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ సమైఖ్యతకోసం ఆయన ఎంతో పాటుపడ్డారని, రాజీవ్‌గాంధీ కుటుంబం పార్టీకి ఎంతో సేవలు చేశారని కొనియాడారు. 40సంవత్సరాల వయసులో దేశానికి ప్రధాన మంత్రిగా పనిచేశారని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, ఎంతోమంది పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించారని అన్నారు. రాజీవ్‌గాంధీ కుటుంబం ఎల్లప్పుడూ పేద ప్రజలకోసం నిరంతరంపాటుపడతారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ వీరయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు ఇరిగి మారయ్య, వంతంగి మారయ్య, ఇరిగి భిక్షం, వంతంగి మహేందర్, సంజీవ, నాంపల్లి పరమేష్, మండలి శివలింగం, ఖలీల్ వర్కాల సైదులు, జావీద్, రాజు, ఏలేందర్, మహేష్, శ్రీను, సాయి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం పర్యటన నేపథ్యంలో మేడి ప్రియదర్శిని హౌస్ అరెస్ట్

*చిట్యాలరూరల్, ఆగస్టు 20, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సూర్యాపేట జిల్లా పర్యటన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు పోలీసులు ముందస్తుగా బీఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మేడి ప్రియదర్శినిని ఆదివారం చిట్యాల మండలంలోని వట్టిమర్తిలో హౌస్ అరెస్ట్ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్బంధించి, అరెస్టులను చేసినంత మాత్రాన తమ పోరాటం ఆగదన్నారు. సీఎం కేసీఆర్ నియంతలా తన పాలనను కొనసాగిస్తున్నారని ఆరోపించారు. సీఎం కేసీఆర్ గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. ప్రజా సమస్యల సాధనకు బీఎస్పీ నిరంతరం పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. అరెస్టయిన వారిలో ముప్పిడి పూజిత, చుక్క నరసింహ, ఎడ్ల విజయ్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా రాజీవ్‌గాంధీ 79వ జయంతి వేడుకలు

*కొండమల్లేపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త*

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తాలోగల అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని, భారతరత్న అవార్డు గ్రహీత రాజీవ్ గాంధీ 79వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి ఉన్నతికి ఎంతో కృషి చేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పిసిసి కార్యదర్శి, పిఎసిఎస్ ఛైర్మన్ డా. దూదిపాల వేణుధర్ రెడ్డి, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు పెద్దిశెట్టి సుధాకర్, మాజీ సర్పంచ్ అందుగుల ముత్యాలు, అందుగుల లింగయ్య, మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఎ ఖైజర్‌ఖాన్, వరికుప్పల శ్రీనివాస్, కందుల వెంకట్‌రెడ్డి, ఉపేందర్ రెడ్డి, ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ముడావత్ మంగ్యానాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి కొర్ర నాగరాజు, నాయకులు ఎండి ఖధీర్, రమావత్ సేవా నాయక్, సైదులు తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు


*బీబీనగర్, ఆగస్టు 20 ప్రభాతవార్త*



బీబీనగర్ మండల వ్యాప్తంగా ఆదివారం భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 79వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొండ మడుగు గ్రామంలో నిర్వహించిన వేడుకలకు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పంజాల రామాంజనేయులుగౌడ్, పశ్చిమట్ల శివరామరాజు గౌడ్‌లు ముఖ్య అతిధులుగా పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. వేడుకల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, సర్పంచు కడెం లతా రాజేష్‌బాబు, ఉప సర్పంచు రంగ కృష్ణవేణి గోపాల్‌గౌడ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పంజాల ఆంజనేయులు, ఎండి. అఫ్రోజ్ అలీ, తోట మహేష్ తదితరులున్నారు.

## ఘనంగా రాజీవ్ జయంతి వేడుకలు

*చౌటుప్పల్, ఆగస్టు 20 ప్రభాతవార్త*



భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 79వ జయంతి వేడుకలను స్థానిక రాజీవ్ స్మారక భవన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనే లక్ష్యంగా రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దేశంలో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేలా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్, పందుల రాజేష్, కేతరాజు అచ్చయ్య, పెద్దగోని రమేష్‌గౌడ్, ట్రస్టు ప్రధాన కార్యదర్శి ఎండి. ఖయ్యూం, సభ్యులు నల్ల నరసింహ, దొనకొండ కృష్ణ, ఎర్రగోని లింగస్వామి, ఎండి. అజాజ్‌పాషా, మల్లేశం, యాదయ్య తదితరులున్నారు.

## మృతుని కుటుంబానికి పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం

*చౌటుప్పల్, ఆగస్టు 20 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లో ఇటీవల మృతి చెందిన ఎర్రగోని లింగస్వామి కుటుంబాన్ని ఆదుకోవాలన్న లక్ష్యంతో 2003-04 పదవ తరగతి పూర్వ విద్యార్థులు తమవంతు సహాయంగా సమకూర్చిన రూ.15 వేల ఆర్థిక సహాయంను మృతుని తల్లి ఎర్రగోని కళమ్మను ఆదివారం పరమార్శించి అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రెడ్డిబోయిన మల్లేశం యాదవ్, కొత్తోజి కుమారస్వామి, అన్నెమోని శంకర్, కడెం వెంకటేశం, మలిగె స్వామి, ఎర్రగోని శేఖర్, గంట్ల నరేందర్ సాగర్, నల్ల శంకర్, వర్థం శంకర్, కరీం, బాలగోని లక్ష్మణ్, బాలక్రిష్ణ, సర్వెల్లి బుచ్చిరాములు, సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.



# మద్యం దుకాణాల మత్తు ఎవరికి ఎంత

నేడు లక్కీ డ్రా లక్కు ఎవరికో – దరఖాస్తుదారుల్లో తీవ్ర ఉత్కంఠ



**భువనగిరి ప్రభాతవార్త :** జిల్లాలో మద్యం దుకాణాల టెండర్ల గడువు ముగిసిన నేపథ్యంలో యాదాద్రి జిల్లాలో 82 షాపులకు గాను 4వేల దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తుకు రూ.2 లక్షల చొప్పున 80కోట్లు ప్రభుత్వానికి ఒక జిల్లా నుండి ఆదాయం వచ్చింది. గతంలో పోలిస్తే రూ.20 కోట్లు అదనంగా వచ్చాయి. ప్రతి షాప్‌కు 40 దరఖాస్తులు తక్కువ కాకుండా టెండర్లు పడ్డాయి. నేడు ఈ టెండర్లకు జిల్లా కేంద్రం రాయగిరి సమీపంలోని రాధాకృష్ణ ఫంక్షన్ హాల్‌లో లక్కీ డ్రాలు కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి సమీపంలోని రాధాకృష్ణ ఫంక్షన్ హాల్‌లో లక్కీ డ్రాలు కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి చేతుల మీదుగా తీయడానికి జిల్లా ఎక్సైజ్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. వైన్ షాపులు ఎవరిని వరిస్తాయోనని ఉత్కంఠ దరఖాస్తుదారుల్లో నెలకొంది. నిధుల సమీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రెండు నెలల ముందే మద్యం దుకాణాల వేలం ప్రక్రియ ప్రారంభించింది. ఈనెల 4న నోటిఫికేషన్ జారీ చేసి అదేరోజు నుంచి దరఖాస్తులను స్వీకరించింది. ఈనెల 18వ తేదీతో టెండర్ల దాఖలు గడువు ముగిసింది. ఈసారి అంచనాలకు మించిన దరఖాస్తులు రావడంతో అదృష్టం ఎవరిని వరించనుందో నేడు తేలనుంది. వైన్ షాపులకు డిమాండ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ఒక్కొక్కరు 10 నుంచి 30 దరఖాస్తులు సైతం వేసినట్లు తెలిసింది. సిండికేట్ల ద్వారా వందల దరఖాస్తులు వేశారు. ఈ నేపథ్యంలో లక్కు కిక్కు ఎవరిని వరిస్తుందోనని టెండర్‌దారులలో టెన్షన్ పట్టుకుంది. షాపులు అనుకున్న విధంగా దక్కితే మొక్కులు తీర్చుకుంటామంటూ దేవుళ్లను వేడుకుంటున్నారు. ఇప్పటికే పలు చోట్ల పూజలు చేస్తూ టెన్షన్‌లో బిజీగా ఉన్నారు.

# చౌటుప్పల్‌లో జోరుగా నకిలీ విద్యుత్ వైర్లు విక్రయాలు

మూడు పూలు.. ఆరు కాయలుగా సాగుతున్న
మార్వాడీల వ్యాపారాలు
తక్కువ ధరలకే లభిస్తుండటంతో
కొనుగోలు చేసి మోసపోతున్న ప్రజలు..
నకిలీ వ్యాపారాలపై కొరవడిన అధికారుల తనిఖీలు

**చౌటుప్పల్, ఆగస్టు 20 ప్రభాతవార్త :** ప్రజల అమాయకత్వంను సొమ్ము చేసుకుంటూ మార్వాడీలు చౌటుప్పల్‌లో తమ వ్యాపారాలను మూడు పూలు.. ఆరు కాయలుగా సాగిస్తున్నారు. చౌటుప్పల్‌లో వ్యాపారాలను స్థాపించి అనతి కాలంలోనే పేరు ఘడించేలా వ్యాపారాలను చేయడంతో ఇతర వ్యాపారాల సముదాయాలకు లేని విధంగా మార్వాడీల షాపుల వద్ద జనం ఎగబడి తక్కువ ధరలకే సరుకులు దొరుకుతున్నాయని క్రయ విక్రయాలు సాగిస్తున్నారు. కానీ తీరా చేస్తూ మార్వాడీలు విక్రయించేంది డూప్లికేట్ సరుకులని తేలడంతో ప్రజలు బలోదిమోమంటున్నారు. తాజాగా ఇటీవల మార్వాడీలు స్థానిక తంగడపల్లి రోడ్డులో ఏర్పాటు చేసిన శ్రీ బాలాజీ ట్రేడర్స్ షాపులో ఫినోలెక్స్ వైరు కొనుగోలు చేసేందుకు వెళ్లారు. అక్కడ సరిపడ వైరు లేకపోవడంతో వలిగొండ రోడ్డులో మరో మార్వాడీ ఏర్పాటు చేసిన భజరంగ్ ఎలక్ట్రికల్స్ అండ్ శానిటరీ షాపుకు వెళ్లి సదరు వినియోగదారులు అడిగిన పినోలెక్స్ వైరును తీసుకువచ్చి ఇచ్చాడు. అది కాస్తా ఎలక్ట్రిషన్ వద్దకు వెళ్లి వైరును చూసే సరికి డూప్లికేట్ వైర్ అని తెలుపడంతో ఆ విషయం కాస్తా చౌటుప్పల్ ఇపిపిటి ట్రేడర్స్ అసోసియేషన్ ప్రతినిధులకు తెలిసింది. ఈ విషయంపై వ్యాపారులు ఒక్కతాటిపైకి వచ్చి




పూర్తి స్థాయిలో రెండో రకం వైర్ల విషయంలో విచారణ చేపట్టగా నకిలీ వైర్లు అని తేలడంతో కొనుగోలు దారులు విస్తూపోయారు. మార్వాడీల వ్యాపారాల పట్ల స్థానిక వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు మల్లేపల్లి సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ సజావుగా సాగే వ్యాపారాల్లో మార్వాడీలు ఈ ప్రాంతంలో వ్యాపారాలు చేస్తూ రెండో రకం వస్తువులను విక్రయించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. వినియోగదారులకు ముందుగా ఒరిజినల్ ఐటమ్ చూపించి ఇచ్చేది రెండో రకం ఇచ్చి మోసం చేస్తున్నారన్నారు. వస్తువులను కొనుగోలు చేసే విషయంలో వినియోగదారులు మాయమాటకుల లొంగకుండా ఒరిజినల్ ఐటమ్‌ను కొనుగోలు చేసేలా అప్రమత్తంగా ఉండాలన్నారు. నకిలీ వ్యాపారాల పట్ల ప్రభుత్వ అధికారులు అప్రమత్తండా ఉండాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే ఏకకాలంలో రైతు రుణమాఫీ



కాంగ్రెస్ ప్రచారయాత్రలో చలమల కృష్ణారెడ్డి

**చండూరు/గట్టుప్పల్, 20, ప్రభాతవార్త :** కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే ఏకకాలంలో 2లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేస్తామని మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చలమల కృష్ణారెడ్డి అన్నారు. ప్రచారయాత్రలో భాగంగా ఆదివారం వెల్మకన్నె, గట్టుప్పల శేరిగూడెం, కమ్మగూడెం, తేరేటిపల్లి, నామాపురం, అంతంపేట గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి 9సంవత్సరాల గడిచిన కాలంలో తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చిందని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏఒక్క హామిని కేసిఆర్ ప్రభుత్వం అమలు చేయలేదని అన్నారు. డబల్‌బెడ్‌రూం ఇండ్లు, నిరుద్యోగభృతి, దళితులకు మూడెకరాల భూమి, దళితబంధు, బిసి బంధు తదితర హామిలు అమలు చేయలేదన్నారు. గృహలక్ష్మి పథకం కింద ఇచ్చే 3లక్షల రూపాయలు సరిపోవని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇందిరమ్మ ఇండ్ల కింద 5లక్షలు, రైతులకు ఏకకాలంలో 2లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని అన్నారు. ఇందిరమ్మఇండ్లు ,500ల రూపాయలకే గ్యాస్‌సిలిండర్, రైతుబంధు ఎకరానికి 15వేలు, నిరుద్యోగభృతితోపాటు అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిందని, పార్టీ కన్నతల్లిలాంటిదని కడుపులో పెట్టుకుని చూసుకుంటుందని అన్నారు. అందుకే కాంగ్రెస్‌పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రేషన్ షాపుల్లో 9రకాల వస్తువులు ఇచ్చేవారని, ఇప్పుడు కేవలం బియ్యం మాత్రమే ఇస్తున్నారని, అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గట్టుపల మండల శాఖ అధ్యక్షుడు చెరుపల్లి సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షుడు రావుల రమేష్, శేరిగూడెం గ్రామశాఖ అధ్యక్షులు గొండేటి సురేష్, గొండేటి శీను, కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# సాగర్ సందర్శించిన అడిషనల్ కలెక్టర్



**నాగార్జునసాగర్, ఆగస్టు 20, ప్రభాతవార్త :** నాగార్జునసాగర్‌ను ఆదివారం నల్లగొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ హేమంత్ పాటిల్ కుటుంబ సమేతంగా సందర్శించారు. సాగర్ సందర్భంలో భాగంగా బుద్దవనాన్ని సందర్శించి బుద్దుని పాదాలకు పుష్పాంజలి ఘటించి మహాస్థూపాన్ని సందర్శించారు. అనంతరం లాంచీలో సాగర్ జలాశయంలో విహరించారు. వీరితో పాటు డిప్యూటీ తహశీల్దార్ శరత్ చంద్ర, టూరిజం గైడ్ సత్యనారాయణ, రెవిన్యూ సిబ్బంది బాబా, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పడమటివల్లి మండల ఏర్పాటుకు
## సిఎం కెసిఆర్‌కు వినతి : ఎమ్మెల్యే రవీంద్రకుమార్



**దేవరకొండ, 20, ప్రభాతవార్త:** పెద్దమండలమైన దేవరకొండ మండలంలో పడమటిపల్లి కేంద్రంగా మండలం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, పిఏసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణరెడ్డి ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కోరారు. ఆదివారం సూర్యాపేట జిల్లాలో జరిగిన సభలో ముఖ్యమంత్రిని కలిసి వారు వినతి పత్రం అంజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల ప్రజల అభిప్రాయంకూడా పడమటిపల్లి కేంద్రంగా మండలం ఏర్పాటు కావాలని ఉందని ఎమ్మెల్యే ముఖ్యమంత్రికి వివరించినట్లు తెలిపారు. దేవరకొండ మండలంలోని పడమటిపల్లి 2వేల జనాభాకలిగి ఉండి ,మేజర్ గ్రామ పంచాయతి కావడంతోపాటు దేవరకొండకు 15 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో, పక్కనే ఉన్న కొన్ని గ్రామాలతో పాటు డిండి మండలానికి సంబందించి పడమటిపల్లికి 5కిలోమీటర్ల దూరంలో ఉన్న కొన్ని గ్రామాలను తీసుకుని 15గ్రామ పంచాయతీలను కలిపి పడమటిపల్లి మండలాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదన ముఖ్యమంత్రికి అందించారు. ఈ విషయంపై సిఎం సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు

# అన్నం కృష్ణ కుటుంబానికి అండగా ఉంటా

– రూ.2లక్షల ఆర్థిక సహాయం అందజేసిన రాజగోపాల్‌రెడ్డి



**మునుగోడు ఆగస్ట్ 20 ప్రభాతవార్త**

ఇటీవల కొరటికల్ గ్రామానికి చెందిన యువ రైతు అన్నం కృష్ణ అప్పుల బాధ తాళలేక పురుగుల మందుతాగి వ్యవసాయ బావి వద్ద ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయం తెలిసిన బిజెపి నేత కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదివారం మృతుని దశదిన కర్మకు హాజరై మృతుని చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మృతుని ఇద్దరు కుమార్తెలకు చొరొక రూ.లక్ష చొప్పున రూ.2 లక్షలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జాల వెంకన్న, పందుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.